DATE: 19-02-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 237
పేజీలు - 10
వెల: రూ 5/-
prajamantalu.com

శనివారం 19 ఫిబ్రవరి, 2022



ముచ్చింతల్‌లో నేడు శాంతి కళ్యాణం
108 దివ్యదేశాల ఆలయాల్లో మూర్తులకు శాంతి

5లో



గాంధీపెట్టిన కాంగ్రెస్.. గాడిదపార్టీగా మారింది
టీఆర్ఎస్ ఎమ్మెల్యే రసమయి సంచలన వ్యాఖ్యలు

2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## 38మందికి మరణదండన

### అహ్మదాబాద్ వరుస పేలుళ్ల కేసులో సంచలన తీర్పు

### 11మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు

### దేశంలోనే తొలి చారిత్రాత్మక తీర్పు



అహ్మదాబాద్,ఫిబ్రవరి18: అహ్మదాబాద్ వరుస పేలుళ్ల కేసులో కోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. 38 మందికి మరణ శిక్ష విధిస్తూ అహ్మదాబాద్ సెషన్స్ కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 49 మంది దోషుల్లో 38 మందికి మరణశిక్ష విధించగా.. 11 మందికి జీవిత ఖైదు విధించింది. ఈ మేరకు జడ్జి ఏఆర్ పాటిల్ తీర్పు వెలవరించారు. ఒక కేసులో ఇంత మందికి ఉరిశిక్ష విధించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. 2008 జులై 26న అహ్మదాబాద్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. 70 నిమిషాల వ్యవధిలో 21 సార్లు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లలో 56 మంది మృత్యువాతపడగా 200 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుళ్లకు పాల్పడింది ఇండియన్ ముజాహిద్దీన్ హర్కత్ ఉల్ జీహాదీ అల్ ఇస్లామీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించారు. 49

- మిగతా 2లో

### మహారాష్ట్రలో బర్డ్ ఫ్లూ కలకలం..అప్రమత్తం అయిన అధికారులు

2లో



## మహావైభవంగా జనజాతర

- మేడారంలో వెల్లివిరిసన సాంస్కృతిక చైతన్యం
- ప్రజలు తండోపతండాలుగా రాక
- మొక్కులు తీర్చుకుని వేడుకుని తిరుగుపయనం
- సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న కిషన్‌రెడ్డి
- పండుగలకు, జాతరలకు జాతీయ హోదా ఉండదు
- మేడారానికి జాతీయహోదాపై కిషన్‌రెడ్డి వెల్లడి
- సీఎం కేసీఆర్ మేడారం పర్యటన రద్దు
- నిలువెత్తు బంగారం సమర్పించిన మంత్రి గంగుల


ములుగు,ఫిబ్రవరి18: రెండేళ్లకోమారు జరగే సమ్మక్క, సారలమ్మ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా మరోమారు తన ఘనతను చాటుకుంది. మహాద్భుతాన్ని ఆవిష్కరించింది. ఉత్తరాదిలో జరిగే కుంభమేళాకు తీసిపోని విధంగా ప్రజలు దీనిని ఆరాధిస్తున్నారని ప్రపంచానికి తెలియచేశారు.

- మిగతా 2లో

నదుల అనుసంధానికి

## తొలిఅడుగు

- నీటి హక్కులకు భంగం కలిగించవద్దన్న తెలుగు రాష్ట్రాలు
- గోదావరి– కావేరి నదుల అనుసంధానం అంశం ముందుకు
- గోదావరిలో ముందు నీటి లభ్యత గుర్తించాలన్న తెలంగాణ




న్యూఢిల్లీ,ఫిబ్రవరి18: గోదావరి –కావేరీ నదుల అనుసంధానికి తొలి అడుగు పడింది. ఐదు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అన్ని రాష్ట్రాలు ఓకే అంటున్నా తమ నీటి హక్కులకు భంగం కలిగించవద్దని తెలుగు రాష్ట్రాలు తేల్చి చెప్పాయి. మరోవైపు, ముందు మిగులు జలాల లెక్క తేల్చాకే ముందుకు వెళ్లాలని తెలంగాణ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే గోదావరి–కావేరి నదుల

- మిగతా 2లో

### ప్రజానాడి




### తెలంగాణ పుట్టుకనే ప్రశ్నిస్తున్న బీజేపీకి ఇక్కడ..

## పుట్టగతులు ఉండాల్నా

### నమో.. అంటే నమ్మించిమోసం చేసేటోడు



- తెలంగాణ ఉనికినే ప్రశ్నిస్తున్న ప్రధాని మోడీ
- ఎల్ఐసి లాంటి సంస్థలను తెగనమ్ముతున్నారు
- మాటల్లో తీపితప్ప ఎక్కడా పనితనం లేదు
- తెలంగాణ అభివృద్ధికి పైసా కేటాయించని మోడీ
- సిరిసిల్ల సభలో ఘాటు విమర్శలు చేసిన కేటీఆర్
- బీజేపీ నేతలను నిలదీయడంలో వెనక్కి తగ్గొద్దు
- దమ్ముంటే వేములవాడకు వేయికోట్లు తెండి
- బండి సంజయ్‌కు సవాల్ విసిరిన కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి18: మోడీని నమ్మిన ప్రజలు ఘోరంగా మోసపోయారని, నమో అంటేనమ్మించిమోసం చేసేవాడని భారత ప్రధాని నరేంద్ర మోదీపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2014లో మోదీని ఈ దేశ ప్రజలు నమ్మడమే అతిపెద్ద తప్పు అని కేటీఆర్ పేర్కొన్నారు. నమో అంటే నరేంద్ర మోదీ కాదు.. నమో అంటే నమ్మించి మోసం చేసేటోడు అని కేటీఆర్ విమర్శించారు. జీవితాలు మార్చు అని అధికారం అప్పగిస్తే.. ఉన్న జీవిత బీమా సంస్థను కూడా అమ్మేస్తుండు. నినాదాలు అద్భుతంగా ఉంటాయి.. కానీ పని మాత్రం లేదు అని మోదీ పాలనను

- మిగతా 5లో

## కాంగ్రెస్‌లో ముసలం

### భావోద్వేగంతో జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

నా వల్లే ప్రాబ్లమ్ అయితే నేను వెళ్లిపోతానంటూ వ్యాఖ్య

నేడో రేపో పార్టీలో కొనసాగడంపై నిర్ణయం ప్రకటించే అవకాశం



హైదరాబాద్,ఫిబ్రవరి18: కాంగ్రెస్ పార్టీ లో ముసలం రాజుకుంటోంది. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నియమితులైన నాటి నుంచి సీనియర్ నేతలందరూ ఒక్కొక్కరుగా ఆక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. ఆయనపై కినుక వహిస్తూ.. పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటూ వస్తున్నారు. తాజాగా సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి త్వరలోనే కాంగ్రెస్ వీడనున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు గమనిస్తుంటే అదే నిజమనిపిస్తోంది. రేపు సంగారెడ్డి కార్యకర్తలతో సమావేశమై, సంచలన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. ఈ మేరకు శుక్రవారం తన

- మిగతా 2లో

### ఆర్జీవి ది బ్లూ బుక్ పుస్తక ఆవిష్కరణ

హైదరాబాద్ , ఫిబ్రవరి 18( ప్రజా మంటలు): ప్రముఖ రచయిత కాంత్ ' రిసా చేతి రాత తో రాసిన ఆర్జీవి ది బ్లూ బుక్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రాత్రి హైటెక్ సిటీ లోని శిల్పారామం రాక్ హైట్స్ లో జరిగింది . ప్రముఖ సినీ ఫిల్మ్ మేకర్ రాంగోపాల్ వర్మ ప్రముఖ సినీ



నటుడు తనికెళ్ల భరణి తో కలిసి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి వందలాది మంది రాంగోపాల్ వర్మ అభిమానులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలోమానవహక్కుల కమీషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య, మాజిమంత్రి జి రాజేశం గౌడ్, దర్శకుడు వడ్డేపల్లి కృష్ణ సినీ రైటర్ సిరాశ్రీ , సైకాలజిస్ట్ విశేష్, ఆకెళ్ల రాఘవేంద్ర, ఐఆర్ఎస్ అధికారి ఫణీంద్ర ,సినీ , ప్రముఖ కవి నిజాం వెంకటేశం, సీనియర్ జర్నలిస్టులు వైజయంతి, స్వప్న , కార్యక్రమ ఆర్గనైజర్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రష్యా-ఉక్రెయిన్ మధ్య

## మళ్లీ యుద్ధమేఘాలు!!

### మోహరించిన బలగాలు, విన్యాసాలు ఉధృతం



2లో

ఓయూలో నకిలీ సర్టిఫికెట్ల

## కలకలం..!

### ధృవీకరించిన ఉస్మానియా అధికారులు

పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన ఓయూ విద్యార్థి నాయకులు

హైదరాబాద్,ఫిబ్రవరి18: తెలంగాణలోని ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం కలకలం సృష్టిస్తోంది.. ఈ ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు ఓయూ విద్యార్థి నాయకులు. ఉస్మానియా యూనివర్సిటీ నకిలీ సర్టిఫికెట్లతో

- మిగతా 2లో

# 38మందికి మరణదండన

మొదటిపేజీ తరువాయి..



మందిని సెషన్స్ కోర్టు దోషులుగా తేల్చింది. అహ్మదాబాద్ సీరియల్ పేలుళ్ల కేసులో గుజరాత్ ప్రత్యేక కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. వరుస పేలుళ్ల కేసులో 38 మంది దోషులకు ఉరి శిక్ష విధిస్తూ స్పెషల్ కోర్టు తీర్పు చెప్పింది. ఈ పేలుళ్ల కేసుల్లో నిందితులైన మరో 11 మందికి జీవిత ఖైదు విధిస్తూ స్పెషల్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. భారతదేశంలో ఒక్క పేలుళ్ల కేసులో 38 మందికి ఉరిశిక్ష విధించడం మొట్టమొదటిసారి. గుజరాత్ సీరియల్ పేలుళ్ల కేసులో స్పెషల్ కోర్టు ఇచ్చిన తీర్పు దేశంలోనే సంచలనం రేపింది. 2008వ సంవత్సరం జులై 26వతేదీన 70 నిమిషాల వ్యవధిలో అహ్మదాబాద్‌లో జరిపిన వరుస బాంబు పేలుళ్లలో 56 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. 13 ఏళ్ల తర్వాత ప్రత్యేక కోర్టు గత వారం 49 మందిని దోషులుగా, 28 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. భారతీయ శిక్షాస్మృతి, ఉపా, పేలుడు పదార్థాల చట్టం, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే చట్టంలోని వివిధ సెక్షన్ల కింద నిందితులను దోషులుగా నిర్ధారించారు. ఆయుధ చట్టం కింద ఒక నిందితుడిని కూడా దోషిగా నిర్ధారించారు. ఐపీసీలోని ఇతర సెక్షన్లు 302 (హత్య), 307 (హత్య ప్రయత్నం), 121 (ఎ) 124 (ఎ) (విద్రోహం) కింద నిందితులను కోర్టు దోషులుగా నిర్ధారించింది.

గత ఏడాది సెప్టెంబర్ లో 77 మంది నిందితులపై విచారణను కోర్టు ముగించింది. విచారణలో ఉన్న 78 మంది నిందితుల్లో ఒకరు అప్రూవర్‌గా మారారు. నిషేధిత స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)కి చెందిన తీవ్రవాద సంస్థ ఇండియన్ ముజాహిదీన్ (ఐఎం)తో సంబంధమున్న వ్యక్తులే ఈ పేలుళ్లకు పాల్పడ్డారని పోలీసులు పేర్కొన్నారు. గోధ్రా అల్లర్లకు ప్రతీకారం తీర్చుకునేందుకే పేలుళ్లు2002 గోధ్రా అల్లర్ల అనంతరం ప్రతీకారం తీర్చుకునేందుకు ఐఎం ఉగ్రవాదులు ఈ పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అహ్మదాబాద్‌లో వరుస పేలుళ్లు జరిగిన కొన్ని రోజుల తర్వాత పోలీసులు సూరత్‌లోని వివిధ ప్రాంతాల నుంచి బాంబులను స్వాధీనం చేసుకున్నారు. బాంబుల స్వాధీనంపై అహ్మదాబాద్‌లో 20, సూరత్‌లో 15 కేసులు నమోదు చేశారు. స్పెషల్ కోర్టు మొత్తం 35 ఎఫ్ఐఆర్‌లను విలీనం చేసిన తర్వాత విచారణ జరిపింది. 2

# మహావైభవంగా జనజాతర

మొదటిపేజీ తరువాయి..

వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు పోటెత్తుతున్న తీరు చూస్తుంటే మేడారంనకు ఉన్న ప్రత్యేకత వేరుగా చెప్పనక్కరలేదు. అందుకే ఇక దీనిని ప్రపంచం అబ్బురపడేలా అభివృద్ధి చేస్తామని, సిఎం కెసిఆర్ ప్రకటించారు. మరో రెండేళ్లకు వచ్చే జాతర నాటికి దీనిని అమలు చేస్తే తెలంగాణ జనజాతరకు ప్రపంచ గుర్తింపు దక్కడం ఖాయం. వచ్చే జాతర నాటికి మేడారం ఉత్సవానికి జాతీయ హోదా రావాలని సిఎం కూడా కోరుకుంటున్నారు. అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటి నుంచే కృషి చేయాల్సి ఉంది. ప్రజల్లో ఎంతో భక్తి విశ్వాసం ఉంటే తప్ప ఈ జాతరకు ఇంతటి ఆదరణ దక్కదు. లక్షలాదిగా ప్రజలు నాలుగు రోజులుగా తరలివచ్చిన తీరే ఇందుకు నిదర్శనం. అన్నింటికి మించి ప్రభుత్వం ఇక్కడ చేసిన ఏర్పాట్లు అమోఘం. ముఖ్యంగా మంత్రులు ఎర్రబెల్లి,సత్యవతి, ఇంద్రకరణ్ రెడ్డిలు అన్నీ తామై అధికారులను నడిపించిన తీరుతో జాతరలో ఎక్కడా చిన్న పొరపాటు జరగలేదు. అధికార యంత్రాంగం కూడా అహోరాత్రాలు కష్టించి భక్తులకు ఇబ్బందులు వనదేవతలకు ఎత్తుబంగారం, ఒడిబియ్యంతో మొక్కులు సమర్పించి తల్లీ సల్లంగ సూడు.. రెండేళ్లకోసారి వస్తాంఅంటూ తిరుగు ప్రయాణ మయ్యారు. మేడారం జాతరకు జాతీయ హోదా ఉండదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పండుగలకు జాతీయ హోదా ఎక్కడలేదని, కావాలంటే విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. కేంద్ర ట్రైబల్ వెల్ఫేర్ మంత్రి రేణుకాసింగ్, మాజీ రాష్ట్రమంత్రి ఈటల రాజేందర్, బిజెపి ఓబిసి సేల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్‌తో కలిసి మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గిరిజనులు రెండేళ్లకోసారి జరుపుకునే ప్రకృతిపండుగ మేడారం జాతర అని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకుని కరోనా మహమ్మారి మీద విజయం సాధించి, సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుకున్నానని పేర్కొన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం కు 45 కోట్లు కేటాయించామని, త్వరలోనే విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర రాజధానిలో కేంద్రం మ్యూజియం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం ప్రభుత్వం నిధుల కేటాయించిందని వెల్లడించారు.





లేకుండా చేయగలిగింది. ఎంతపెద్ద జాతరైనా ఘనంగా నిర్వహించగలమని ప్రభుత్వం నిరూపించింది. అందుకే లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. మొక్కులు, పూజలతో మేడారం ఆధ్యాత్మిక వనమైంది. ఇక్కడి రావడం ఎంతో గర్వంగా ఉందని అత్యధికమంది ఆనందపారవశ్యం చెందారు. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేమంటున్నారు. చిన్నపాటి కుగ్రామంలో లక్షలాది మందికి అధికారులు సకల ఏర్పాట్లు చేయడమంటే ఒక సవాలే అయినా దానిని సక్రమంగా చేపట్టిన తీరు అభినందించకుండా ఉండలేం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సౌకర్యాలు అనుకున్న స్థాయిలో లేకున్నా ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు తమ ప్రతిభను, చిత్తశుద్దిని చాటుకున్నారు. అధికారులు కూడా అంకితభావంతో పని చేశారు. సిఎం కెసిఆర్ కూడా ఈ జాతర విషయంలో ముందు నుంచీ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాట్లకు పురమాయించారు. సమైక్య రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతరకు దక్కాల్సిన ప్రాముఖ్యం దక్కకుండా పోయిందని మంత్రి ఎర్రబెల్లి ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి నిజమైన ఘన వారసత్వాన్ని అందించిన మహాతల్లుల జాతర ఏర్పాట్లకోసం ఈసారి దాదాపు రూ.75 కోట్లు ఖర్చుచేశామని చెప్పారు. మేడారం సమ్మక్క–సారక్కలు తెలంగాణ ఆత్మగౌరవానికి, ధిక్కార సంస్కృతికి ప్రతీకలని అన్నారు. గిరిజనులు తమ ఆరాధ్యదైవాలను కొలిచే జాతర. నియంతృత్వ ధిక్కారానికి, పోరాట పటిమకు నిలువెత్తు ప్రతిరూపం.

భవిష్యత్‌లో ఈ మహాజాతర ఘనంగా నిర్వహించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. మేడారం వచ్చే భక్తులకు శాశ్వత ప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించారు. ఇకపోతే ఏటా జంపన్న వాగులో నీరు లేకపోవడం వల్ల లక్నవరం చెరువు నుంచి నీటిని విడుదల చేయాల్సి వస్తోంది. భక్తులు అత్యంత పవిత్రంగా జంపన్నవాగులో స్నానమాచరిస్తారు. ఆ వాగు కలుషితం కాకుండా చూడాల్సి ఉంది. ఇందుకోసం వాగు ఎగువన చిన్నసైజ్ డ్యామ్ నిర్మిస్తామన్న హామిని నెరవేర్చాల్సి ఉంది. మేడారం మహాజాతర నిజానికి ప్రతీ రెండేండ్లకోసారి జరుగుతుంది. కానీ భక్తులు జాతర జరిగే సమయం లోనే కాదు.. నిరంతరాయంగా వచ్చి తల్లుల దీవెనలు పొందుతున్నారు. ఇందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా గిరిజన సమాజమే కాదు మిగితా సమాజం తండోపతండాలుగా వచ్చి వెళ్తుంటారు. అందుకు అనుగుణమైన ఏర్పాట్లు చేస్తే భక్తులకు ఇబ్బందులు రావు. శనివారం సాయంత్రం తల్లీబిడ్డలు సమ్మక్క, సారక్క వన ప్రవేశంతో మేడారం మహాజాతర ముగియనున్నది. మేడారంలో నాలుగురోజులు జరిగే సమ్మక్క సారక్క మహాజాతర బుధవారం ప్రారంభమైంది. పూజారులు బుధవారం కన్నెపల్లి నుంచి బిడ్డ సారక్క, గురువారం చిలుకలగుట్ట నుంచి తల్లి సమ్మక్కను మేడారంలో గద్దెలపైకి తీసుకొచ్చారు. రెండురోజుల ముందునుంచే మేడారంలో విడిదిచేసిన భక్తులు.. తల్లీబిడ్డలు గద్దెలపై కొలువుదీరిన సమయంలో దర్శించుకున్నారు. సమ్మక్క సారక్క దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఈ నాలుగు రోజులు వనం జనసాగరాన్ని తలపించింది. మేడారంలో గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించుకోవడానికి లక్షలాదిమంది తరలివచ్చారు. భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం జనసంద్రమైంది. తల్లులిద్దరూ గద్దెలపై కొలువుదీరడంతో దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెలంగాణనుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా తరలివచ్చారు. క్యూలైన్లు, గద్దెల ప్రాంగణం కిక్కిరిసి పోయింది. జంపన్నవాగు పుణ్యస్నానాలతో పులకించిపోయింది.

గిరిజనులకు బిజేపి, కేంద్రం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఏడుగురికి మంత్రులు ఇచ్చి, గిరిజనల అభ్యున్నతికీ ప్రధాని మోదీ దోహదపడుతున్నారని తెలిపారు. ఇదిలావుంటే మేడారం జాతరకు జాతీయ హోదా విషయంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తలసాని శ్రీనివాస్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అతిపెద్ద గిరిజన జాతర 'మేడారం' కు జాతీయ హోదా ఇవ్వకుంటే దేనికి ఇస్తారని తలసాని ప్రశ్నించారు. ఉత్తర భారతదేశంలో జరిగే పండుగలకు జాతీయ హోదా ఇస్తారా అని చురకలంటించారు. ఈ మేరకు మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మంత్రి తలసాని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పండుగలకు జాతీయ హోదా ఉండదని, మేడారానికి ఇవ్వమని స్పష్టం చేయడంపై స్పందించారు. కేంద్ర మంత్రి తలతోక లేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గిరిజన యూనివర్సిటీకి స్థలం కేటాయించి మూడేళ్ళు అవుతుందని, ఇప్పటి వరకు దానికి అతి గతి లేదని అన్నారు. బీజేపీ నేతలు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఉండదని దుయ్యబట్టారు. ఇకపోతే శుక్రవారం మేడారం జాతరకు భక్తులు పోటెత్తారు. సమ్మక్క ఆగమనంతో రాత్రి నుంచి నిరంతరాయంగా దర్శనాలు కొనసాగుతున్నాయి. దీంతో మేడారం జాతర ప్రాంగణమంతా భక్తజన సంద్రంగా మారింది. అటు వీఐపీల తాకిడి కూడా పెరిగింది. ఇకపోతే ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం పర్యటన రద్దైనట్లు తెలుస్తోంది. అనివార్య కారణాల వల్ల సీఎం కేసీఆర్ పర్యటన రద్దయినట్లు పార్టీ నాయకులు భావిస్తున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రేణుకా సింగ్ మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చిన సందర్భంగా తోపులాట చోటుచేసుకుంది. మీడియా ప్రతినిధులను పోలీసులు నెట్టేశారు. దీంతో జర్నలిస్టులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ మీడియా ప్రతినిధులను సముదాయించారు. బీజేపీ కార్యాలయం నుంచి గిరిజన మోర్చా జాతీయ అధ్యక్షుడు సమీర్ ఒరన్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సైతం జాతరకు చేరుకున్నారు. బండి సంజయ్ వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మేడారం రానున్నారు. ఇకపోతే మంత్రి గంగుల కమలాకర్ కూడా మేడారం చేరుకుని గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికినిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన మేడారం పర్యటనను ఆకస్మికంగా రద్దు చేసుకున్నారు. ఆయన వస్తారని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో మేడారం చేరుకున్నారు. హెలిప్యాడ్‌ను సిద్ధం చేయడంతోపాటు రోప్ పార్టీతో మాక్‌డ్రిల్ నిర్వహించి సీఎం కోసం నిరీక్షించారు. అయినప్పటికీ సీఎంవో నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సాయంత్రం 4గంటల వరకు ఎదురుచూసి అంతా తిరుగుముఖం పట్టారు. టీఆర్ఎస్ శ్రేణులు, మేడారం వచ్చిన భక్తులు కేసీఆర్ రాకపోవడంతో నిరాశ చెందారు. కాగా, పర్యటన రద్దు వెనుక కారణాలపై అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. ప్రధానంగా 20వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దవ్‌ఠాక్రేతో కేసీఆర్ భేటి ఉంది. దీనికి సంబంధించి కీలకనేతలు, సలహాదారులతో కేసీఆర్ సమీక్షిస్తున్నట్లుగా సమాచారం అందింది. దేశ రాజకీయాల్లో మరో కూటమి ఏర్పాటుకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో కూడా సంప్రదింపులు జరిపే క్రమంలోనే మేడారం రాలేకపోయారని ప్రచారం జరుగుతోంది. అలాగే ఆరోగ్యం సహకరించకపోవడంతో మేడారం పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి కేసీఆర్ మేడారానికి రాకపోవడంపై రకరకాలుగా చర్చ సాగుతోంది.

## మహారాష్ట్రలో బర్డ్ ఫ్లూ కలకలం..అప్రమత్తం అయిన అధికారులు

ముంబై,ఫిబ్రవరి18:మహారాష్ట్రలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. థానేలో జిల్లాలో మరోసారి బర్డ్‌ఫ్లూ ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని వెహ్లోలిలో ఉన్న ఓ కోళ్లఫారంలో వంద కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో బర్డ్ ఫ్లూ సోకే కోళు మరణించాయనే అనుమానంతో కోళ్ల నమూనాలను పుణెలోని ల్యాబ్‌కు పంపించారు. బర్డ్ ఫ్లూ ముప్పును పరిగణనలోకి తీసుకుని, నమూనాలను పూణెళిలోని ల్యాబ్‌కు పంపారు. ఈ వైరస్ వ్యాప్తి మరింత చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పశుసంవర్థకశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాజేష్ జె నర్వేకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే ఆ ఫారంలోని కోళ్లను చంపివేయాలని ఆదేశించారు. వెహ్లోలీకి కొన్ని కిలోమీటర్ల పరిధిలో ఉన్న సుమారు 25 వేల కోళ్లను చంపేయాలని అధికారులకు సూచించారు. అంటువ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖను ఆదేశించారు. జిల్లాలో హెచ్5ఎన్1 ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా కారణంగా పక్షులు చనిపోయాని థానే జెడ్పీ సీఈఓ డా. బహుసాహెబ్ దంగ్డే వెల్లడించారు. బర్డ్ ఫ్లూ కేసులను గుర్తించినట్లు కేంద్ర పశు సంవర్ధక శాఖకు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చనిపోయిన కోళ్ల నమూనాలను సేకరించి పరీక్ష కోసం పూణెళి ఆధారిత ప్రయోగశాలకు పంపామని తెలిపారు. ఏవియన్ ఇన్‌ఫ్లూ ఎంజాని సాధారణంగా బర్డ్ ఫ్లూ అని పిలుస్తారు. ఇది పక్షులకు వ్యాపించే అంటు వ్యాధి. అడవి పక్షులు వైరస్ లక్షణాలను చూపించకుండానే వైరస్‌ను మోసుకెళ్ల గలవని అధికారులు చెబుతున్నారు. వాటి ఈకలు లేదా మలం ద్వారా పౌల్ట్రీలకు వ్యాపింపచేస్తాయని అంటున్నారు.

## నదుల అనుసంధానికి
# తొలిఅడుగు

మొదటిపేజీ తరువాయి..

అనుసంధానం అంశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసమే సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా, భాగస్వామ్య రాష్ట్రాల సూచనల మేరకు ప్రాజెక్టు డిజైన్లలో సవరణలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. గోదావరి– కావేరీ అనుసంధానంపై రాష్ట్రాల అభిప్రాయాల సేకరణ మొదలైంది. తొలి భేటీ ఢిల్లీలో జరిగింది. నీటి లభ్యత ఎక్కడ ఉందన్న దానిపై చర్చ జరిగింది. ఇచ్చంపల్లి దగ్గర నీటి లభ్యత లేదని రెండు తెలుగు రాష్ట్రాలు స్పష్టం చేశాయి. సెంట్రల్ వాటర్ కమిషన్ సైతం అక్కడ నీటి లభ్యత లేదని చెప్పినట్లు తెలుస్తోంది.

నీటి లభ్యతపై ముందుగా అధ్యయనం చేయాలని తెలుగు రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీంతో ఇచ్చంపల్లి దగ్గర నీటి లభ్యతపై స్టడీ చేస్తుంది కేంద్ర జలశక్తి శాఖ. దీని వల్ల నిర్మాణంలోని ప్రాజెక్టులు, నిర్వహణలో ఉన్న ప్రాజెక్టులకు ఇబ్బంది కలగకూడదని ఏపీ, తెలంగాణ స్పష్టం చేశాయి. గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం వాటా వినియోగం పూర్తిగా జరగాలని సూచించాయి. నదుల అనుసంధానానికి అనుకూలమేనని, తమ రాష్ట్ర అవసరాలు, ప్రాజెక్టులకు ఇబ్బంది కలగకూడదని ఆంధ్రప్రదేశ్ స్పష్టం చేసింది. వరద జలాలనే వినియోగిస్తామన్న ప్రతిపాదన నేపథ్యంలో పోలవరం నుంచి లింక్ చేయాలని ప్రతిపాదించింది. పోలవరం నుంచి తీసుకుంటే బొల్లాపల్లి దగ్గర అడిషనల్ స్టోరేజీకి అవకాశం ఉంటుందని చెప్పింది. ఇదిలావుంటే, తెలంగాణ మాత్రం మిగులు జలాల లభ్యతపై మరోసారి అధ్యయనం చేయాలని తేల్చి చెప్పింది. మిగులు జలాల లెక్క తేలిన తర్వాతనే తరలింపు చేపట్టాలని స్పష్టం చేసింది. నదుల అనుసంధానానికి విముఖం కాదని, తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలగకూడదని చెప్పారు అధికారులు. అనుసంధానంతో ప్రయోజనం పొందే తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి పూర్తి మద్దతు వచ్చింది. తమ వాటాను తేల్చాలని కర్నాటక కోరింది. అనుసంధానంతో కర్నాటకకు పరోక్ష ప్రయోజనం కలగబోతోంది. గోదావరి మిగులు జలాలు కావేరికి చేరితే, కర్నాటక నుంచి దిగువకు విడుదల చేయాల్సిన నీటిని ఆ మేరకు నిలుపుకుని, వినియోగించుకునే అవకాశం ఆ రాష్ట్రానికి ఉంటుంది. ఇలా నదుల సంధానంపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఏకాభిప్రాయ సాధన కోసం ప్రయత్నిస్తోంది కేంద్రం. రానున్న రోజుల్లో రాష్ట్రాలతో మరిన్ని సమావేశాలు జరపబోతోంది. ఐదు రాష్ట్రాలు సహకరిస్తే కెన్–బెత్వా లింక్ తరహాలో గోదావరి–కావేరికి 90 శాతం నిధులు ఇచ్చే ఆలోచనలో ఉంది కేంద్రం. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి పంకజ్ కుమార్, నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ చైర్మన్ వెదిరె శ్రీరాం నేతృత్వంలో ఈ భేటీకి జరిగింది. కర్నాటక, తమిళనాడు, పుదుచ్చేరి అధికారులతోపాటు ఏపి నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, నారాయణ రెడ్డి, తెలంగాణ నుంచి ఇంజనీర్లు సుబ్రహ్మణ్య ప్రసాద్, మోహన్ కుమార్ వెళ్లారు. మరోవైపు, జాతీయస్థాయిలో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాలు సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని జలశక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ చెప్పారు. నదుల నీటి సమస్యలపై కేంద్ర జలశక్తి శాఖకు రాష్ట్రాలు తమ అభ్యంతరాలను వివరించాయి. గోదావరి నీటి లభ్యతపై తెలంగాణ మదింపు కోరింది. మిగులు జలాలు ఉంటే పోలవరం నుంచి నదుల అనుసంధానం చేయాలని ఏపీ ప్రభుత్వం కోరింది. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై తమ హక్కులు గుర్తించాలని, మిగులు జలాలు తీసుకువెళ్తే అభ్యంతరం లేదని ఏపీ పేర్కొంది. నదుల అనుసంధానంలో ప్రత్యక్షంగా వాటా కల్పించాలని కర్ణాటక కోరింది. నదుల అనుసంధానాన్ని వేగవంతం చేయాలని తమిళనాడు వెల్లడించింది. గోదావరి–కావేరి అనుసంధానంపై కేంద్ర జలశక్తి, ఎన్‌డబ్ల్యూడీఏ అధికారులు రాష్ట్రాల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. గోదావరిలో నీటి లభ్యత ఎంత అనేది తేల్చాలని తెలంగాణ కోరింది. పోలవరం నుంచి అనుసంధానం చేయాలని ఏపీ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

## కాంగ్రెస్‌లో ముసలం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్య అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యనేతలతో చర్చించినట్లు తెలుస్తోంది. వారి నుంచి కీలక సమాచారం తీసుకున్నారని, మరోసారి సంగారెడ్డిలో కార్యకర్తతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉన్నది. మొత్తంమీద పార్టీకి రాజీనామా చేసేందుకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది. ఇవాళ జరిగిన ముఖ్యనేతల సమావేశంలో జగ్గారెడ్డి బావోద్వేగానికి లోనట్లు సమాచారం. తనవల్లే ప్రాబ్లమ్ అయితే వెళ్లిపోతానని.. తనను కోవర్ట్ అని ప్రచారం చేస్తున్నారంటూ పార్టీ రాష్ట్ర నాయకత్వం తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. గత మంగళవారం సంగారెడ్డిలో జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో బాగున్నాయంటూ సీఎం కేసీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. పెండ్లీడుకొచ్చిన ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనతో కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని, పథకం కింద ప్రభుత్వ పరంగా రూ.1,01,116 అందజేయడం సంతోషకర విషయమని కొనియాడారు. తాను కాంగ్రెస్ ఎమ్మెల్యేను అయినప్పటికీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రశంసిస్తున్నట్టు పేర్కొన్నారు. మంచి పనులు ఎవరి చేసినా మెచ్చుకోవడంలో తప్పేముందని జగ్గా రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వాన్ని ప్రశంసించడంపై మింగుడుపడని రాష్ట్ర నాయకత్వం ఆయనపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నట్లుగా జగ్గారెడ్డి వర్గీయులు అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డికి జగ్గారెడ్డికి మధ్య పొసగడం లేదు. రేవంత్‌రెడ్డివి ఒంటెత్తు పోడకలంటూనే బహిరంగానే విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలుసార్లు రేవంత్‌రెడ్డిపై అధిష్టానానికి సైతం ఫిర్యాదు చేసిన సందర్భాలున్నాయి. అంతేకాకుండా బహిరంగ వేదికగా కూడా రేవంత్ తీరును ఎండగడుతున్నారు. ఈ క్రమంలోనే జగ్గారెడ్డి పార్టీ కార్యకర్తలతో భేటీ కానుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



## ఓయూలో నకిలీ సర్టిఫికెట్ల
# కలకలం..!

మొదటిపేజీ తరువాయి..

అమెరికాలో చదువుతున్న ముద్దం స్వామిపై సీపీకు ఫిర్యాదు చేశారు.. ఇక, నకిలీ సర్టిఫికెట్ వ్యవహారాన్ని ఉ



స్మానియా అధికారులు కూడా ధృవీకరించారు.. నకిలీ సర్టిఫికెట్ విషయాన్ని సీపీకి వివరించారు విద్యార్థి నేతలు. కన్సల్టేషన్, ఎడ్యుకేషన్, ఇనిస్టిట్యూట్స్ అడ్డగా ఈ దందా సాగుతుందని సీపీ దృష్టికి తీసుకెళ్లారు.. ఫిర్యాదుతో సహా తగిన ఆధారులను సీపీకి అందజేశారు.. ఇలా ఎంతో మంది నకిలీ సర్టిఫికెట్లు పొందారో సమగ్ర విచారణ జరపాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.. పలువురు ఫేక్ సర్టిఫికెట్లతో విదేశాలకు వెళ్లారు అని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.. ఈ వ్యవహారం వెనుక అధికారుల పాత్రపై విచారణ చేయాలని కోరారు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని, ముద్దం స్వామిని 10 రోజులలో అదుపులోకి తీసుకుంటామని సీపీ హామీ ఇచ్చినట్టు విద్యార్థి సంఘాల నేతలు చెబుతున్నారు.

## గాంధీపెట్టిన కాంగ్రెస్.. గాడిదపార్టీగా మారింది

### టీఆర్ఎస్ ఎమ్మెల్యే రసమయి సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్,ఫిబ్రవరి18: మానకొండూరు టీఆర్ఎస్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గాడిద పార్టీగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం మాట్లాడతారో, ఏం చేస్తున్నారో వాళ్లకే తెలియాలని రసమయి అన్నారు. జాతీయ పార్టీ నేతలు ఇక్కడికి వచ్చి ఏదో మాట్లాడతారని.. అది ఇక్కడున్న వాళ్లకు అర్థం కాదని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు తెలంగాణలో సిరిసిల్ల ప్రాంతానికి వచ్చి వెళ్తామో లేదో తెలియని ప్రాంతంగా ఉండేదని.. ఎన్నో ఏళ్లు కళ్లలో నీళ్ళు నములుకుంటూ బతికామని రసమయి తెలిపారు.

కానీ కేటీఆర్ ఆధ్వర్యంలో నేడు సిరిసిల్లకు కొత్త కళ వచ్చిందని రసమయి బాలకిషన్ అభిప్రాయపడ్డారు. సిరిసిల్ల ప్రజలు మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉండాలని ఆయన అన్నారు. సిరిసిల్ల సిరుల తల్లిగా మారిందని.. ఇక్కడి నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయని పేర్కొన్నారు. అటు గ్రామాల్లో ఇక ఏ పార్టీ ఫ్లెక్సీ కనబడ్డా వదలనని.. జిల్లా అధ్యక్షుడు ఆగమన్నా ఇక ఆగేది లేదని రసమయి బాలకిషన్ ఇతర పార్టీల నేతలను హెచ్చరించారు. ఏ పార్టీ నేతలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా ఊరుకునేది లేదన్నారు.

## అసోం సిఎం బిశ్వశర్మ నాలుక కోయాలి

హైదరాబాద్,ఫిబ్రవరి18: అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ఓ మూర్ఖుడు అని.. రాహుల్, సోనియా ఆయనకు తెలియదా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గీతారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ తండ్రి ఎవరని సంస్కారహీనంగా మాట్లాడతారా అని ప్రశ్నించారు. తల్లులను క్షోభ పెట్టారు. సీఎం హిమంత బిశ్వ శర్మ నాలుక కోయాలి.

ప్రధాని మోదీకి సంస్కారం ఉంటే వెంటనే హిమంతను పదవి నుంచి తొలగించాలి. తాము పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయలేదు. తెలంగాణలో కూడా ప్రజాస్వామ్యం లేదు. ఉద్యోగాలడిగితే రేవంత్ రెడ్డిని అరెస్టు చేస్తారా? అని ఫైర్ అయ్యారు. అసోం సీఎం హిమంత నిన్నటి వరకు కాంగ్రెస్ ఉప్పు తిన్నారని.. ఈనాడు పదవి కోసం దిగ జారిపోయారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి పేర్కొన్నారు. సీఎం అయినంత మాత్రాన హిమంతకు కొమ్ములు లేవంటూ మండిపడ్డారు. అధికారమదంతో మాట్లాడితే జాగ్రత్త.. కబర్దార్ హిమంత బిశ్వ అని హెచ్చరించారు. ఆడవారు తిరగబడితే తట్టుకోలేవని రేణుక హెచ్చరించారు. మహిళలను ఈ రాష్ట్ర ప్రభుత్వం హౌస్ అరెస్ట్ చేయడం ఏంటన్నారు. ఇక్కడి ఆడవారికి మాట్లాడే అర్హత కూడా లేకుండా పోయిందన్నారు. మహిళలు వేసుకునేవి గాజులు కావని విష్ణు చక్రాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హిమంత బిశ్వ వ్యాఖ్యలు ఖండించాలని రేణుకా చౌదరి పేర్కొన్నారు.

## పుస్తక పఠనంతోనే చక్కటి భవిష్యత్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత డిజిటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు మంచుకొండ ఫౌండేషన్ నిర్వాహకులు శుక్రవారం 300 లైబ్రరీ పుస్తకాలను విరాళంగా అందచేశారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే ఫలితం బాగా వస్తుందని, ఓ మంచి పుస్తకం ఓ మంచి స్నేహితుడితో సమానమని పలువురు వక్తలు పేర్కొన్నారు. రీడ్ ఎంజాయ్ అండ్ డెవలప్ స్కీం తో పాటు గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్కూల్ కు వివిధ పుస్తకాలను అందచేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు మంచుకొండ వరుణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ మల్లికార్జున్ రెడ్డి, శ్రవన్ కుమార్, బోధన సిబ్బంది నీరజ, లక్ష్మీ శ్రీదేవి, మహేశ్, సాహితి, జ్యోతి, అంజనీ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**జగిత్యాల రూరల్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** తేదీ: 19.02.2022 శనివారం ఉదయం 08.30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు 33 కె.వి. మల్యాల ఫీడర్ లో స్పెషల్ మైంటైనెన్సు మరియు మరమ్మతులు ఉన్నందున చల్ గల్ సెక్షన్ పరధిలోని ధరూర్, టి.ఆర్. నగర్, నర్సింగపూర్, మరియు వంజరపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును, కావున వినియోగదారులు సహకరించగలరని బి. సురేందర్, ఏఏఈ ఓపి చల్ గల్ ప్రకటనలో కోరారు.

## రేకుర్తిలో సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మేయర్

**కరీంనగర్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణ శివారు రేకుర్తి లోని సమ్మక్క సారలమ్మఅమ్మవార్లను కరీంనగర్ నగర మేయర్ వై.సునీల్ రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మేయర్ సతీమణి అపర్ణరావు కుమారుడు



ప్రద్యుమ్ రావులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశామని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు మేయర్ దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్, ఆలయ వ్యవస్థాపక కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు/మన బస్తీ-మన బడి కార్యక్రమము

### అమలు మన అందరి బాధ్యత - మంత్రి కొప్పుల

**జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మన ఊరు/మన బస్తి మన బడి కార్యక్రమాన్ని అమలు చేసే బాధ్యత మన అందరి పై ఉన్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిపారు.




శుక్రవారం జిల్లాలో మన ఊరు/మన బస్తీ మన బడి కార్యక్రమం అమలు పై కలెక్టర్ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్ తో కలిసి జూమ్ ద్వారా మంత్రి సమీక్షా నిర్వహించారు. ప్రభుత్వం విద్యా వైద్య రంగాల పై అధిక శ్రద్ధ వహిస్తుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సీఎం కేసీఆర్ రూ. 7600 కోట్లు మంజూరు చేసి మన ఊరు మన బడి కార్యక్రమం రూపొందించారని మంత్రి పేర్కొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న జనగామ సి.ఐ. బాలాజీ వరప్రసాద్

జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు): జనగామ జిల్లా రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా శుక్ర వారం నాడు యూటర్న్ దగ్గర మహేంద్ర వెహికల్, టూవీలర్ యాక్సిడెంట్ జరిగింది. అక్కడ పెట్రోలింగ్ చేస్తున్న జనగామ టౌన్ సి.ఐ. బాలాజీ వరప్రసాద్ వెంటనే స్పందించి గాయాలైన వారిని తమ వాహనంలో ఎక్కించుకుని రఘునాథపల్లి పి.హెచ్.సి. హాస్పిటల్ కు తరలించి మానవత్వాన్ని చూపించారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**గొల్లపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లక్ష్మీపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎం.సురేష్ పాల్గొని మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్నవారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా సౌకర్యాలు (పి.ఎం.ఎస్.బి.వై, పిబిజెజెబివై, ఏపివై) చేసుకోవాలని మరియు డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. రైతులు పంట



రుణాలు సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రమ్య, బ్యాంకు మేనేజర్ నిమ్మల సురేష్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఉప సర్పంచ్ గంగయ్య సభ్యులు కే. మల్లారెడ్డి, రాజు. గాయత్రి పలువురు రైతులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే

**కొడిమ్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బులు ఖర్చు కాగా సిఎం రిలీఫ్ ఫండ్ కొరకు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా మంజూరైన



19 మంది లబ్దిదారులకు రూపాయలు 5,63450/. విలువ గల చెక్కులను శుక్రవారం రోజున కొడిమ్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ పంపిణీ చేశారు. అనంతరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ (మున్నూరు కాపు సంఘం) భవనం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, సర్పంచ్ లు మల్లేశం, మహిపాల్, తిరుపతి, ఎంపిటిసి లు సామల లక్ష్మణ్, ఊట్కూరి మల్లారెడ్డి, కో ఆప్షన్ నసీరుద్దీన్, ఆర్బిఎస్ అధ్యక్షులు అంకం రాజేశం, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, తెరాస యూత్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు నేరెల్ల మహేష్, మీడియా సెల్ మండల అధ్యక్షుడు గుండు రాజుకుమార్, నాయకులు గంగుల మల్లేష్ యాదవ్, బొడ్డు రమేష్, కోలాపురం రమేష్,దీకొండ శేఖర్, మొగిలి రాకేష్, బైరి వెంకటి, అశోక్, సత్యం, కాయిత రాజు, గౌతమ్ రెడ్డి, రత్నాకర్, అలాగే మున్నూరు కాపు సంఘ అధ్యక్ష కార్య దర్శులు, మరియు కుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ వినయన్న పాటను ఆవిష్కరించిన ప్రభుత్వ ఛీఫ్ విప్

**హన్మకొండ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** బాల సముద్రంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఛత్రపతి మహారాజ్ జయంతి సందర్భంగా మదర్ ఫౌండేషన్ మరియు



ఆరె కుల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మోటె చిరంజీవి సారధ్యంలో ఉదయం 9 గం.లకు వినయన్న పై జయహెూ వినయన్న పాటను ప్రభుత్వ ఛీఫ్ విప్, టిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మరియు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగింది. ముందుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, చిన్నారుల నృత్య ప్రధర్శనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తర్వాత ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమ్షెచన కమీషన్ చైర్మెన్ నాగుర్ల వేంకటేశ్వర్లు కలిసి జయహెూ వినయన్న పోస్టర్ ను, సిడిని ఆవిష్కరించారు. తదుపరి పాటను ఆవిష్కరించారు. అ తర్వాత ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి చిరంజీవి చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే పాట రచయిత, గాయకులు పులుకుర్తి రాజేందర్ ను సన్మానించారు. నృత్య ప్రధర్శన చేసిన చిన్నారులను, వారి అద్యాపకులను సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమ్షెచన కమీషన్ చైర్మెన్ నాగుర్ల వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.... పాట బాగుందని, భవిష్యత్తులో మ్షెటె చిరంజీవికి అన్ని రకాలుగా అండగా వుంటామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మ్షెటె తులసి, భాధ్యులు అమరేష్, ఎల్లయ్య, ఆరె కుల విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు హింగే రాజు, ప్రధాన కార్యదర్శి కోలే కృష్ణ, ఉపాధ్యక్షులు రఘుసాల అశోక్, గౌరవ అధ్యక్షులు పేరాల లింగమూర్తి, కందేరావు, దిపక్ జీ, పురుషోత్తం, టిఆర్ఎస్ నాయకులు భీరవెల్లి భరత్ కమార్ రెడ్డి, అనిల్, రఘు, వ్యాఖ్యాతలు సయ్యద్ మగ్దుం, డా. పస్లా ఎల్లయ్య, సునీల్, ఎకవీర, వీరేష్, నయ్ఝిమ్, ఫజిల్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్న టిఆర్ఎస్ నేతలు

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ

**జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ అంటే తెలంగాణ రౌడీల సమితిలా అనిపిస్తుందని, టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు వీధి రౌడీలా మాట్లాడుతూ కార్యకర్తలను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని వారి శైలీ మార్చుకోవాలని జగిత్యాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి భూమి రమణ కుమార్ హితవు పలికారు. శుక్రవారం రమణ విలేకరులతో మాట్లాడుతూ.... చట్టాన్ని, భారత రాజ్యాంగాన్ని గౌరవించకుండా టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఇష్టం వచ్చినట్లు ఇతర పార్టీ నాయకులపై దాడి చేయండ%శీ%టూ రౌడీల్లా మాట్లాడుతూ కార్యకర్తలు రెచ్చగొడుతూ వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. దాడులకు ప్రతి దాడులు చేయడం తమకు తెలుసని కానీ మా సంస్కృతి అది కాదని చెప్పారు. మెకానికల్ దాడి చేస్తే టిఆర్ఎస్ పార్టీ నాయకులు,మంత్రులు, ఎమ్మెల్యేలు రోడ్లపై తిరుగలేరని, కానీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చట్టాన్ని గౌరవిస్తు న్నారని ప్రజల సంక్షేమాన్ని చూస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించ బోమని తనూ ఒక వీధి రౌడీలా మాట్లాడిన తీరు ప్రజలు గమ నిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డిలు కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయించడం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మరోసారి టిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లైతే చర్యకు ప్రతిచర్య ఉంటుందని భూమి రమణ కుమార్ హెచ్చరించారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు పవన్ సింగ్, సదిర రామ్ దివాకర్ గోలి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాక్షేత్రాన్ని కళాకారులకే కేటాయించండి

### కలెక్టర్, అదనపు కలెక్టర్లను కోరిన కళాకారుల సంఘం

**జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** కళా సంస్థల, కళాకారుల సాంస్కృతిక అవసరాలకై నిర్మించిన కళాక్షేత్రాన్ని



(టౌన్ హాల్) ను కేవలం కళాకారుల కోసమే కేటాయించాలని, ఇతర వ్యాపార ప్రయోజనాలను కేటాయించొద్దని సకల కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు అభితోపాటు కళాకారులు శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కళాక్షేత్రాన్ని (టౌన్ హాల్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1996 లో నిర్మించారన్నారు. అప్పటి మంత్రి ప్రణయ్ భాస్కర్, డా. నగేష్, అప్పటి ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ ఎల్.రమణ, అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల సహకారంతో కళాకారుల సాంస్కృతిక అవసరాలకై టౌన్ హాల్ నిర్మించారన్నారు. నిర్మాణంలో ఏర్పడ్డ అవాంతరాలతో రీ సౌండ్ సమస్యతో పాటు వాటర్ లీకేజి మూలముగా కొద్దీ రోజులు వినియోగపడి నిధుల కొరరతో తదుపరి వినియోగంలోకి రాకుండా పోయిందన్నారు. కానీ ప్రస్తుతం మునిసిపల్ అధికారులు కళాక్షేత్రాన్ని దుకాణ సముదాయా లుగా మార్చేందుకు బహిరంగ వేలంలో కేటాయించేందుకు తేదీలను ప్రకటించిందన్నారు. ఇలాంటి నిర్ణయం కళా కారులకు ఆందోళన కలిగించిందన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఏకైక కళాక్షేత్రాన్ని కళాకారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు లేకుండా చేయరాదని కోరారు. తక్షణమే స్పందించి కళాక్షేత్రాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడి కళాకారుల ప్రయోజనాలకై వినియోగించేలా ఆదేశించాలని కలెక్టర్ రవి, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత లకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సకల కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఒరుగంటి శేఖర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, నరేష్, కోశాధికారి బొమ్మిడి నరేష్, నటరాజ్ తోపాటు కార్యవర్గ సభ్యులు, కళాకారులు ఉన్నారు.

## కన్నుల పండువగా ములుకనూర్ సమ్మక్క సారలమ్మ జాతర

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మండలంలోని ములుకనూర్ సమ్మక్క - సారలమ్మ జాతర వైభవంగా, కన్నుల పండువగా ప్రారంభమైంది. సమ్మక్క - సారలమ్మ జాతరలో సంప్రదాయంగా శివసత్తులు సమ్మక్క, సారలమ్మను గద్దెపైకి ఎక్కించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు నిలువెత్తు బంగారం సమర్పించి దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల నుంచి వందలాది మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి దేవతలకు సమర్పించారు. వనదేవతల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయ చైర్మన్ దొంతరవేన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. గద్దెల ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఎస్సై సురేష్ జాతర వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేశారు.





హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను శుక్రవారం వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐఎస్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి లు దర్శించుకున్నారు.

## బిటి రోడ్డు పనుల వల్ల ఇబ్బంది పడుతున్న రైతులు

### - నిద్ర మత్తులో అధికారులు

**వేలేర్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని ఇటీవల ప్రారంభించిన ఎల్.ఆర్.ఎస్. నిధుల నుంచి కోటి రూపాయల బీటీ రోడ్డు మల్లికుదర్ల నుండి పీసర క్రాస్ వరకు నిర్మాణ పనులను ఎమ్మెల్యే డా. రాజయ్య




ప్రారంభించారు. దాంతోపాటు వేలేరు నుంచి గొల్లకిష్టం పల్లి, బంగ్లాపల్లి వరకు బీటీ రోడ్డు పనులు ఒక కోటి 50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. కొన్ని నెలలు గడుస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు కంకర వేసి వదిలి పెట్టారని, దాని వల్ల రైతులకు వ్యవసాయ బావి వద్ద వెళ్లాలంటే చాలా ఇబ్బంది కలుగుతుందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు పట్టించుకోని పనులు త్వరగా పూర్తి చేయాలని వ్యవసాయ రైతులు శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పల్లె ప్రగతి పనుల పరిశీలన


**మల్లాపూర్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని కుస్తపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మి మహిపల్ ఆధ్వర్యంలో ఆర్.ఎస్.వి. రామ్ ప్రసాద్ (క్యూసి), రాజేంద్రప్రసాద్ (సీనియర్. క్యూసి), గ్రామాలలో పల్లె




ప్రగతి పనులను విసిట్ చేయడం జరిగినది. అందులో భాగంగా సీసీ రోడ్స్, డ్రైనేజీ, నర్సరీస్, గ్రామపంచాయతీ రిజిస్టర్స్, అంగన్వాడీ, పీహెచ్ సెంటర్స్ అండ్ రిజిస్టర్స్, వెరిఫికేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మి మహిపల్, సెక్రెటరీ మురళి, ఏపీఓ సతీష్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్‌లో నమోదైన రాయికల్ యువకుడు సయ్యద్ ఇమ్రాన్

**రాయికల్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణానికి చెందిన సయ్యద్ రసూల్ ముంతాజ్ బేగం ల కుమారుడు సయ్యద్ ఇమ్రాన్ అనే యువకుడు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ లో నమోదై న్యాయవాది గా ఎంపికైనాడు. ఇమ్రాన్ రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి. నిజాం కళాశాల హైదరాబాద్ లో బి.ఏ డిగ్రీ చదివాడు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ప్రభుత్వపాలనా శాస్త్రంలో యం.ఏ. పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి న్యాయవాద విద్యను పూర్తి చేసి బార్ కౌన్సిల్ లో నమోదైనారు. తమ విద్యార్థి ఇమ్రాన్ ఉన్నత విద్యనభ్యసించి బార్ కౌన్సిల్ లో నమోదైనందుకు తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయసంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాయికల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. న్యాయవాదిగా ప్రజలకు ఉన్నత సేవలు అందించాలని కోరారు.




## ములుకనూర్ శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ భీమదేవరపల్లి మండలం ములుకనూర్ శ్రీ సమ్మక్క- సారలమ్మ లను దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ దొంతరవేన వెంకటేశ్వర్లు



ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో, రాష్ట్ర ప్రజల దీవెనలతో కేసీఆర్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు జాతరకు వచ్చిన భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని అన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్, జడ్పీటీసీ వంగ రవి, జక్కుల రమేష్, ఎదులాపురం తిరుపతి తదితరులు ఉన్నారు.

# ఆర్థికమాంద్యం నుంచి ప్రజలను బయట పడేయాలి !

కరోనా థర్డ్‌వేవ్ ప్రభావం ఎంతకాలం ఉంటుందో అన్న భయాలు తొలగిపోతున్నాయి. కేసుల సంఖ్య 25వేల దిగువకు చేరుకోవడం..మరణాల సంఖ్య నామమాత్రంగా ఉండడం ఊరట కలిగించే అంశం. తొలి,మలి దశల్లో లాగా ఆస్పత్రులకు వెళ్లడం..లక్షలు ఖర్చుపెట్టి శవాలను తెచ్చుకున్న దుర్ఘటను లేకుండా పోయాయి. కరోనా వచ్చిందంటే మామూలుగా దగ్గు జలుబు స్థాయికి చేరుకోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఇక ఆర్థిక మాంద్యం తొలగి ప్రజలు మళ్లీ తమ పనులపై దృష్టి పెడుతున్నందున ప్రభుత్వాలు కూడా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలి. ఉద్యోగాల కల్పన, ఉపాధి పథకాల పెంపు, బ్యాంకుల చేయూత తదితర విషయాల్లో ప్రభుత్వాలు సత్వర నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక పునరుజ్జీవ పథకాలను ప్రోత్సహించాల్సి ఉంది. ఇప్పటికే నిరుద్యోగం పెరిగి యువత ఆందోళనలో ఉన్నారు. అలాగే మందులు,ఇతర వస్తువుల ధరలు భారీగాపెరిగాయి. వీటిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజల నిత్య జీవన ఖర్చులు బాగా పెరిగినందున అందుకు తగ్గట్ఉలగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలి. నాలుగైదు నెలల క్రితం ప్రపంచ వ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగించింది. ఒమైక్రాన్ కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా అనేక దేశాలు పయనించాయి. ప్రపంచ దేశాల మధ్య రాకపోకలు స్తంభించాయి. కొన్ని దేశాలు పట్టణాల మధ్య రాకపోకలను కూడా నిషేధించాయి. అంతర్గత విమాన సర్వీసులను రద్దు చేశాయి. అంతర్జాతీయ విమానాశ్రయాలన్నీ జనాలు లేక బోసిపోయాయి. మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఏర్పడుతుందా అన్న భయాలు వచ్చాయి. ఇక విదేశాల నుంచి వస్తున్న వారి కారణంగానే మనదేశంలో ఒమైక్రాన్ కరోనా సంఖ్య పెరుగడం ఆందోళన కలిగించింది. మూడు లక్షల వరకు పోయిన కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతూతగ్గుతూ ఇప్పుడు 25 వేలకు చేరుకోవడంతో ప్రజలు,ప్రభుత్వాల ఊపిరి పీల్చుకుంటున్నాయి. కరోనా తీవ్రత కారణంగా మార్కెట్ల పతనం కొనసాగింది. ఇంతకాలం అంటే గత రెండేల్లుగా కుంగిపోయిన రంగాలను పునరుద్ధరించాలి. అందుకు అవసరమైన ఆర్థిక ప్యాకేజీలు అందదించాలి. డాలర్‌తో రూపాయి మారకం విలువ మాత్రం తగ్గడం లేదు. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. ఇప్పటికే వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతింటున్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పడం లేదు. రానున్న రోజుల్లో పెట్రోల్,డీజిల్ ధరుల అందుబాటులో ఉంటాయా లేదా అన్న భయాందోళనలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి.

కరోనా కారణంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించింది. కరోనా ప్రతాపంతో ప్రపంచ వృద్ధి రేటు దారుణంగా పడిపోయింది. ఆయా దేశాలు తమవంతుగా ఆర్థికవృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీసింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న క్రమంలో ఆర్థికవృద్ధి చర్యలకు ఊతమియ్యాలి. ఉపాధి రంగాలకు విరివిగా రుణాలు అందివ్వాలి. రైలు, విమానయాన రంగాలను పటిష్టంగా ముందుకు తీసుకుని పోవాలి. పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేలా చూడాలి. అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అనువుగా నిర్ణయాలు తీసుకోవాలి. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి.



ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని రుజువయ్యింది. అయితే జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజలు నిత్య జాగగరూకతతో ఉండాలి. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో కేంద్రం పారదర్శకంగగా ఉండాలి. కేంద్రం ప్రేక్షక పాత్ర వహించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. ప్రజలకు అండగా నిలవాలి. గతంలో ఎదురైన పరిణామాల రీత్యా ముందస్తు సన్నద్ధతకు కేంద్ర ప్రభుత్వం వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. ప్రజల తలసరి ఆహార వినియోగం ఏడేళ్ల బిజెపి జమానాలో ఏకంగా తొమ్మిది శాతం తగ్గిపోయిందని ఎన్‌ఎస్‌ఎస్ సర్వే బట్ట బయలు చేసింది. కరోనా వేరియంట్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి ఉండాలి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచన. ఇకపోతే వేరియెంట్ ఏదైనాప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై దృష్టి సారించడంతోపాటు మాస్క్ ధరించాలని, భౌతికదూరం పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సినేషన్ రెండు డోసులను వేయించుకోవాలని సూచించారు. ఓవైపు ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటూనే సాధారణఱ జీవితం కోసం పనిచేసుకోక తప్పదు. అయితే మార్కెట్÷–లో అవకాశాలను పెంచాలి. అవివుంటే తప్ప ప్రజలు ముందుకు సాగలేదు. సరళీకరణ చర్యలతో ప్రజలక ఆర్థిక స్థితిగతులుపెరిగేలా చేయాలి. దేశ ఆర్థికరంగానికి ఇది దోహదపడేలా ఉండాలి. అవసరమైతే ప్రజలకు నగదు బదిలీలుల పెద్ద ఎత్తున చేపట్టాలి. బ్యాంకులు ఉదారంగగా ఉండేలా చూడాలి. ప్రజలు ముఖ్యంగా యువత కూడా ఉపాధిరంగాలను ఎంచుకునేలా చేయాలి. అప్పుడే కరోనా అనంతర దుష్ఫలి తాలను ఎదుర్కోగలం. ప్రజలు పనుల్లో పడితే.. ఉపాధి పనులు జరుగుతుంటే ఆర్థిక అసమానాతలు కొంతయినా తొలగిపోతాయి. ఆ దిశగా సత్వరచర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...


–ఎడిటర్.

# పెద్ద దిక్కు

"అబ్బ మన బాస్ ఆర్డర్లకు అంతే లేకుండా ఉన్నది.పనులు ఎన్ని చేసినా మిగిలే ఉంటున్నాయి.విశ్రాంతి అన్నమాటమరి చిపోయి ఎన్నాళ్ళయింది." అన్నది మూత్రపిండం. అవునవును నిజమే అంటూ మిగతా అందరూ వంతపాడారు. అక్కడ గుండె , ఉపిరితిత్తులు , జీర్ణాశయం ,పేగులు, కాలేయం,క్లోమం వంటి అన్ని ప్రధాన అవయవాలు
సమావేశమై ఉన్నాయి.

నాకైతే మనిషి పుట్టిన దగ్గర్నుంచి చనిపోయే దాకా విరామము అన్నది లేదు. ఆఏ మద్య నాకు ఆయాసం వస్తున్నది."అన్నది గుండె రొప్పుతూనాకు అంతే! గాలి పీల్చుకోవడం వదలడం పనే పని రెస్టే లేదు.కలుసితమైన గాలిని పిల్చుకొని నాప్రాణం తీస్తుంటారీ మనుష్యులు.దానికి తోడూ ఈ మెదడు ఒకటి. అ గాలిని శుబ్రం చెయ్యి ,ఈ కార్బన్డయాక్సెడ్ ను బయటికి పంపెయ్ అంటూ పని చెప్తూనే ఉంటుంది.అన్నది ఉపిరితిత్తు దగ్గుతూ.

ఇలా అయితే ఎలా ?ఈ పనులు ఎంతకాలం బ్రేయిన్ బాస్ దగ్గర చేయాలి? మనందరం సమ్మె చేద్దాం ! పని గంటలు తగ్గించమని



కోరదాం.విశ్రాంతి కావాలిఅంటూ అన్నిఅవయవాలు ముక్త కంటంతో అరిచాయి.

"అయితే ఈ రోజు నుంచే పని మానేద్దాం.ఎవ్వరూ పని చేయడానికి వీల్లేదు.బాస్ ఏం చేస్తందో చూద్దాం మననందరం కలిసికట్టుగా సమ్మె సైరన్ మోగిద్దాం అన్నది కాలేయం. సరేనంటూ అందరూ "బ్రేయిన్ డౌన్ డౌన్ అంటూ అరిచారు.

జ్ఞానేంద్రియాలు అనే వేగుల ద్వారా సమాచారం అందుకున్నది బ్రేయిన్.సరే ఏం చేస్తారో చూద్దాం .నేను కూడా సహకరించటం మానేస్తాను అనుకున్నది మనుసులో

ఉపిరితిత్తులు గాలి పిల్చుకున్నున్నాయి గానీ కార్బన్డయాక్సెడ్ ను బయటకు పంపట్లేదు.గుండె 72 సార్లు కొట్టుకున్నది.జీర్ణాశయం ఆహార పదార్థాలను అప్పుడొకటి అప్పుడొకటి మాత్రమే జీర్ణం చేస్తున్నది.ముత్రపిండాలువిసర్జకలను బయటకు పంపట్లేదు.ఆపద సమయంలో పని కోస్తాయని దాచే విటమిన్లను కాలేయం దాచాట్లేదు. మొత్తంగా శరీర వ్యవస్థ నిర్వీర్యమై పోయింది.రాజు లేని రాజ్యంగా తయారైయింది.

ఈవిషయం శత్రువులకు తెలిసిపోయింది.శత్రులేవారంటే బాక్టిరియా,వైరస్ ఆల్గి, ఫంగి మొదలైన బక్టిరియ వైరస్ లు మానవ శరీరంలోకి ప్రవేశించాయి. అడ్డుకోవాల్సిన తెల్ల రక్తకణాల సైన్యం మెదడు ఆజ్ఞ పించక పోవటం వల్లయుద్ధం చేయలేదు.అలాగే ఆల్గే ఫంగిలు కూడా ఎన్నో జబ్బుల్ని శరీరంలోకి తిసుకెల్లాయి వైరసుల శరీరమంతా విచ్చాలవిడిగా తిరిగి కణాలను ధ్వంసం చేస్తూ తమ బలగాలను పెంచుకుంటున్నాయి. భాక్టిరియా తనతో పాటు అనేక వ్యాదుల్ని శరీరంలో చేర్చి వాటిని కుల్లబెట్టింది.ఎవరూ అడ్డుకోకపోవడంతో ఇష్టరాజ్యంగా ప్రవర్తిస్తున్నాయి.మెదడు నిమ్మకు నిరెత్తినట్లు కూర్చుంది.అవయవాలన్నీ ఒకదానిమాట ఒకటి వినక అన్ని జబ్బుల పాలైనాయి. ఉపిరితిత్తులకు టి బి వ్యాది సోకింది. మూత్ర పిండాలలో రాళ్ళు ఏర్పడ్డాయి.మెదడు దాహం అని గుర్తు చేయకపోవడం తో మంచి నీళ్ళు తాగక రాళ్ళు తయారైనాయి.

చర్మమంతా ఫంగల్ వ్యాదులైన తామర వంటి జిడ్డు వ్యాదులతో అసహ్యంగా తయారైంది.గాలికి కారం ఎగిరివచ్చినప్పుడు మెదడు హెచ్చరించక పోవడంతో కనురెప్ప ముసుకోక కన్ను లబో దిబోమని ఏడ్చింది.

కుక్కకరవడానికి మీది కొచ్చినప్పుడు దాన్ని అదిలించాలని నోటికి ఆజ్ఞలు అందకపోవడంతో కుక్క కండలు ఊడబికింది.కాళ్ళు రెండు నిస్సహాయంగాఏడుస్తూ ఉన్నాయి. కుక్క కరిచిన చోట రక్తాన్ని గడ్డకట్టమని మెదడు చెప్పక పోవటం వల్ల రక్తం ఆగకుండా కారుతూనే ఉన్నది.శరీరం లోని రక్తమంతా బయటకు కారిపోయి మనిషి స్పృహ తప్పి కోమాలోకి వెళ్ళిపోయాడు.మెదడు మాత్రం స్పందిచడం లేదు.

అవయవాలన్నీ జబ్బులతో కుల్లిపోతున్నాయి.చేయి కాలు ఇదివరటి కలా కదల లేక పోతున్నాయి.వైరస్ భాక్టిరియాలు వంటినిండా జేరి నానా కష్టాలు పెడుతున్నాయి.బతికుండగానే నరకం అంటే ఏమిటో తెలిసి వచ్చింది.

అవయవాలన్నీఏడ్చుకుంటూ ఒకచోట చేరాయి. తమ బాధలు వెల్లబోసుకున్నాయి.మెదడుకు సహకరించలనినిర్ణయించుకున్నాయి.సమ్మెను విరమించాయి.నీ సలహాలు సంప్రదింపులు లేనిదే మాకు జీవితమే లేదు అనిఒప్పుకున్నాయి.నీ ఆజ్ఞల్ని శిరసా వహిస్తాం.మా అజ్ఞానాన్ని మన్నించు" అనివేడుకున్నాయి.

మెదడు చిరునవ్వుతో విన్నది. మనం సక్రమంగా పనిచేస్తూనే మనిషి బతుకుతాడు. శ్రమ అనుకోకుండా ఎవరి పని వారు చేయాలి ఇంటికి ఓ పెద్ద దిక్కు ఎప్పుడూ అవసరం అని చెప్పి హితబోదచేసింది.అన్ని అవయవాలు తలలుపాయి.మెదడు అజ్ఞాలతో వైరస్ భాక్టిరియా వంటిశత్రువుల్ని దేహం నుండి బయటకు వెల్లగోట్టారు.దేహం ఆరోగ్యంగా తయారైయింది. అవయవాలన్నీ విసుగుపడకుండా కలిసిమెలిసి పనిచేసుకున్నాయి..

కందేపి రాణిప్రసాద్

# స్థానిక సమస్యల పరిష్కారమే ... పంచాయితీ రాజ్ లక్ష్యం

ఫిబ్రవరి 19...పంచాయితీ రాజ్ పిత బల్వంతరాయ్ మెహతా జయంతి సందర్భంగా

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీ రాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయ తీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగు ణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు.

కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించా రు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి.

బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19 – 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితాశయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా... "బల్వంతరాయ్ మెహతా కమిటీ" సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు.

స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.

1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కార్యక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది.



బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి.

భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు.

బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి.1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# మేడారంలో మొక్కులు తీర్చుకున్న మంత్రులు

## అమ్మవార్ల దర్శనం చేసుకున్న గంగుల, తలసాని

ములుగు,ఫిబ్రవరి18: మేడారంలో వనదేవతలు సమ్మక్క, సారలమ్మను మంత్రులు దర్శించుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ



మంత్రి గంగుల కమలాకర్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి తలసాని కూడా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిలువెత్తు బంగారాన్ని అమ్మలకు నైవేద్యంగా సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, సీఎం కేసీఆర్‌పై నిరంతరం అమ్మవార్ల దీవెనలు ఉండాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ.. అశేష భక్త జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా ప్రభుత్వం వేడుకల్ని నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ కుంభమేళాకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వీఐపీలతో సమానంగా సామాన్య భక్తులకు సైతం శీఘ్ర దర్శన ఏర్పాట్లు చేయడం అభినందనీయం అన్నారు. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం కుటుంబ సమేతంగా హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తులాభారం వేసి అమ్మవారికి నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మంత్రి తలసాని మాట్లాడుతూ మేడారం జాతర కుంభమేళాను తలపిస్తోందన్నారు. జాతరకు తరలి వచ్చే భక్తులతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు.

## రెరా నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

### రియల్టర్లకు స్పష్టం చేసిన సీఎస్ సోమేశ్ కుమార్

హైదరాబాద్,ఫిబ్రవరి18: తెలంగాణలో రియల్ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్ రెరా నిబంధనలు పాటించని రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం క్రెడాయ్, ట్రడాయ్, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ తదతర సంస్థలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ లో వ్యక్తిగత షేర్, రియల్ ఎస్టేట్ వెంచర్లకు సంబంధించి ప్రీలాంచ్ వంటి వాటిలో పలువురు రెరా నిబంధనలు పాటించడం లేదన్న అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రెరా నిబంధనలు పాటించని వ్యక్తులు, కంపెనీలు, డెవలర్స్ తాము చేసే వ్యాపారంలో తప్పని సరిగా నిబంధనలు పాటించాల్సిందేనని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక టీమ్ ను ఏర్పాటుచేసి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా, క్రెడాయ్ సహకారంతో మున్సిపల్, రిజిస్ట్రేషన్, ఐపిఆర్ డిపార్ట్ మెంట్ పెద్దయెత్తున ప్రచారాన్ని నిర్వహించనున్నట్టు సీఎస్ తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, కొనుగోళ్లకు సంబంధించి రెరా నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అన్నవిషయాల పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దయెత్తున ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దీని ద్వారా మోసాలకు పాల్పడే నిర్మాణ దారుల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూస్తామన్నారు. అక్రమాలకు పాల్పడే రియల్టర్లపై కఠిన చర్యలకు తాము కూడా సహకరిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. టౌన్ ఎ÷–లానిం?, రిజిస్ట్రేషన్, డిపార్టమెంట్లతో ఒక ఎక్స్ పర్ట్ కమిటీ ఏర్పాటు చేస్తామని క్రెడాయ్ ప్రతినిధుల నుంచి సలహాలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రిజిస్ట్రేషన్ శాఖ అడిషనల్ డీజీ శేషాద్రి, జీహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్ కుమార్, జీహెచ్ఎంసి సీసీపి దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ ఎ÷–లానింగ్ బాలకృష్ణ, డిటీసీపి విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.



### రష్యా-ఉక్రెయిన్ మధ్య

# మళ్లీ యుద్ధమేఘాలు!!

**మోహరించిన బలగాలు, విన్యాసాలు ఉధృతం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి18: రష్యా - ఉక్రెయిన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఆదివారం రష్యా %--% బెలారస్‌తో కలిసి చేసే అణ్వాయుధ డ్రిల్ల్ పరిస్థితిని మరింత దిగజార్చాయి. ఉక్రెయిన్ నుంచి భారతీయుల తరలింపుకు మూడు ప్రత్యేక విమానాలను నడిపిస్తోంది కేంద్ర ప్రభుత్వం. రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. బెలారస్‌ కలిసి రష్యా ఆదివారం నిర్వహించబోయే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిసైల్స్‌తో డ్రిల్స్- వార్ టెన్షన్‌ను పెంచేశాయి. బెలారస్ అధినేత లుకాషెంకోతో- పుతిన్ భేటీ కావడం కలకలం రేపింది. మరోవైపు వరుసగా మూడోరోజు రష్యా బలగాలు భారీ మోహరింపులు, విన్యాసాలను ఉధృతం చేశాయి. లుకాషెంకోతో- పుతిన్ స్వయంగా ఈ యుద్ధ విన్యాసాలను తిలకించబోతున్నారు. రష్యాకు చెందిన త్రివిధ దళాలు , ప్రత్యేక దళాలు ఈ విన్యాసాల్లో పాల్గొంటున్నాయి.రష్యా కయ్యానికి కాలు దువ్వుతున్నవేళ, అమెరికా అధ్యక్షుడు బైడెన్- ఐరోపా, నాటో దేశాలతోపాటు ఇతర దేశాధినేతలతో వర్చువల్ సదస్సు ఏర్పాటు చేయబోతున్నారు. మరోవైపు ఉక్రెయిన్ సరిహద్దుల దగ్గర లక్షా 69వేల నుంచి లక్షా 90వేల మంది సైనికులను రష్యా మోహరించిందని- అమెరికా దౌత్యవేత్త మైఖేల్ కార్పెంటర్ చెప్పారు. ఉక్రెయిన్ సరిహద్దుల దగ్గర నుంచి రష్యా బలగాల ఉపసంహరణలో నిజం లేదన్నారు. రష్యా -ఉక్రెయిన్ టెన్షన్ మధ్య అమెరికా వైస్‌ప్రెసిడెంట్ కమలా హ్యారిస్ జర్మనీ పర్యటనకు ఉత్కంఠ నెలకొంది. నాటో చీఫ్‌తో ఆమె భేటీ అయ్యారు. తాజా పరిస్థితిపై చర్చించారు. అయితే అమెరికా తీరుపై రష్యా తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధ విన్యాసాలతో ఎవరు భయపడాల్సిన అవసరం లేదని క్రెమ్లిన్ ప్రకటన విడుదల చేసింది.రష్యా దాడులు చేయొచ్చనే అనుమానంతో ఉక్రెయిన్ హైఅలర్ట్‌లో ఉంది. అక్కడ భద్రతను పటిష్టం చేశారు. మరోవైపు యుద్ధమే జరిగితే ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అక్కడి ప్రభుత్వం ప్రజలకు చెబుతోంది. అటు ఈ యుద్ధం వినాశనకరంగా ఉంటుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. మరోవైపు ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులను తరలించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 22,24,26 తేదీల్లో ఎయిర్ ఇండియా ఉక్రెయిన్‌కు మూడు ప్రత్యేక విమానాలను నడిపిస్తోంది. 286 సీట్ల సామర్థ్యం ఉన్న బోయింగ్ 787 విమానాల్లో భారతీయ విద్యార్థులను తరలిస్తారు. ఉక్రెయిన్‌లో దాదాపు 10 వేల మంది భారతీయులు ఉన్నారు. మరోవైపు ఉక్రెయిన్-రష్యా వివాదం ఇప్పట్లో తేలేట్లు లేదు. ఇది మరింత తీవ్రమైతే ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల ప్రభావం పడనుంది. ఇప్పటికే కరోనావైరస్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు చాలా దెబ్బతిన్నాయి. భారత్ కూడా 2020,2021లో ఆర్థికంగా చాలా నష్టపోయింది. తాజాగా రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి తెరలేచి.. మిగిలిన ప్రపంచ శక్తులు దానిలోకి అడుగుపెడితే భారత్‌పై అది పెనుప్రభావం చూపించనుంది. ముఖ్యంగా చమురు ధరలు, ద్రవ్యోల్బణం, ఆయుధాలు, విదేశాంగ విధానం వంటి వాటిల్లో భారత్‌కు ఇబ్బందులు ఎదురుకానున్నాయి. ఇప్పటికే ఈ సంక్షోభం కారణంగా స్టాక్‌మార్కెట్లు కూడా భారీగా పతనమవుతున్నాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య ఉద్రిక్తతల ప్రభావం ప్రధానంగా చమురు, గ్యాస్‌పై పడనుంది. ముడి చమురు ధరలు గత కొద్ది రోజులుగా పీపాకు 90 డాలర్ల స్థాయికి చేరాయి. వాస్తవానికి భారత్ ఎకనామిక్ సర్వేలో కూడా వీటిధరలు 75 డాలర్ల లోపు ఉండొచ్చని అంచనా కట్టారు. సోమవారం ముడి చమురు ప్రధాన సూచీలైన బ్రెంట్ సూచీ 96.78 డాలర్లకు, డబ్ల్యూటీఐ సూచీ 95.82 డాలర్లను తాకింది. 2014 సెప్టెంబర్ తర్వాత ఇదే అత్యధికం అని రాయిటార్స్ వార్త సంస్థ వెల్లడించింది. ప్రపంచ క్రూడాయిల్ ఉత్పత్తిలో 13శాతం వాటా రష్యాదే. రోజుకు 9.7మిలియన్ పీపాల చమురును ఇది ఉత్పత్తి చేస్తుంది. ఒపెక్ దేశాల్లో అత్యధిక చమురు ఉత్పత్తి చేసే వాటిలో రష్యా కూడా ఉంది. ప్రపంచ గ్యాస్ సరఫరాల్లో రష్యా వాటా దాదాపు 40 శాతం దాకా ఉంటుంది. యుద్ధం కనుక మొదలైతే చమురు ధర పీపాకు 120 డాలర్లకు కూడా చేరవచ్చని జేపీ మోర్గాన్ సంస్థ హెచ్చరించింది. అదే సమయంలో రష్యా నుంచి వచ్చే చమురు తగ్గితే.. పీపాకు 150 డాలర్ల వరకు ధర పలకవచ్చన్న అంచనాలు ఉన్నాయి.

## 24న బయో ఏషియా సదస్సు

**బిల్‌గేట్స్‌తో చాట్ చేయనున్న కేటీఆర్**

హైదరాబాద్,ఫిబ్రవరి18: లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ ఇండస్ట్రీస్‌తో జరిగే ఈ యేటి బయోఏషియా సదస్సులో మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్ గేట్స్ పాల్గొననున్నారు. వర్చువల్‌గా జరిగే ఆ సదస్సులో తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కూడా పాల్గొంటారు. ఆ సమావేశంలో లైఫ్ సైన్సెస్ గురించి గేట్స్‌తో మంత్రి కేటీఆర్ చాట్ చేయనున్నారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి బయోఏషియా సదస్సు జరగనున్నది. కోవిడ్19 మహమ్మారి వేళ గత రెండేళ్ల అనుభవాలు.. హెల్త్‌కేర్‌లో కొత్త ట్రెండ్స్.. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యవ్యవస్థను ఎలా బలోపేతం చేయాలన్న అంశాలపై బిల్ గేట్స్, కేటీఆర్ మధ్య సంభాషణ జరగనున్నది. రెండు రోజులు జరిగే ఈవెంట్‌లో జాన్సన్ అండ్ జాన్సన్ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ అలెక్స్ గోర్స్కీ, మెడ్‌ట్రానిక్ సీఈవో జెఫ్ మార్తాలు సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బయోఏషియా సదస్సులో ప్రభావంతమైన, విజినరీ నేతలు పాల్గొంటారని, ప్రస్తుతం బయో ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న పరిస్థితిపై గేట్స్‌తో ఆసక్తికరమైన చర్చ నిర్వహించనున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. 19వ బయోఏషియా సదస్సులో గేట్స్ పాల్గొనబోవడం సంతోషకరమని బయోఏషియా సీఈవో శక్తి నాగప్పన్ తెలిపారు. 2021 సదస్సు అత్యంత సక్సెస్ సాధించిందని, దాంట్లో 31వేల మంది డెలిగేట్లు పాల్గొన్నట్లు జయేశ్ రంజన్ తెలిపారు.

## గాంధీ, ఉస్మానియాల బ్రాండ్ పెంచాలి

**అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి**
**అధికారులతో సమీక్షలో మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్,ఫిబ్రవరి18: గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల బ్రాండ్‌ను పెంచాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులోకి తెస్తున్నారన్నారు. విలువైన వైద్య పరికరాలు సమకూర్చుకోవడం, మందుల కొరత లేకుండా చూసుకోవడంతోపాటు అవసరమైనన్ని నిధులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. శుక్రవారం ఆయన ఆయా దవాఖానల సూపరింటెండెంట్లు, అన్ని విభాగాధిపతులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఎంఈ రమేశ్‌రెడ్డి, టీఎస్‌ఎంఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభాగాల వారీగా పనితీరును మంత్రి సమీక్షించారు. గత సమీక్షలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు ఆసుపత్రులపై నమ్మకం మరింత పెరిగేలా సేవలందించాలని సూచించారు. చికిత్స విషయంలో కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ఉన్నామని, పేషెంట్లతో ఆప్యాయంగా ఉంటూ వైద్య సేవలు అందిస్తే మరింత మంచి పేరు వస్తుందన్నారు.

### తెలంగాణ పుట్టుకనే ప్రశ్నిస్తున్న బీజేపీకి ఇక్కడ..

# పుట్టగతులు ఉండాల్నా

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ ఎండగట్టారు. రాజన్న సిరిసిల్లలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులుగా తోట ఆగయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. ఏండ్ల కింద ఇవాళ భారత హద్దులు దాటితే తప్పకుండా బుద్ధి చెప్తాం అని బీజేపీ నేతలను కేటీఆర్ హెచ్చరించారు. సిరిసిల్ల గడ్డ మీద చైతన్యం చూపిస్తాం. ఇక నుంచి ఊకోం అని తేల్చిచెప్పారు. తెలంగాణను సాధించిన కేసీఆర్‌ను ఏమైనా అంటే.. పదే పదే విజ్ఞప్తి చేస్తున్నా. ఎక్కడి వాళ్లం అక్కడ ఒక్కొక్క కార్యకర్త.. కేసీఆర్ లాగా ఫిరంగులై గర్జించాలి. తప్పకుండా



ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ ఏపీలో ప్రచారం చేసి అడ్డంగా మాట్లాడిండు. ఏపీ విభజన చాలా దారుణంగా చేశారు. తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని మోదీ మాట్లాడారు. ఓట్ల కోసం మాట్లాడిండు అనుకున్నాం. ఆ రోజు కూడా లొల్లి పెట్టాం.. కానీ తెలవనితనం అనుకున్నాం. నిన్న కాక మొన్న అసందర్భంగా పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. తలుపులు మూసి అన్యాయంగా విభజన చేశారని అడ్డగోలుగా మాట్లాడిండు. బిల్లు ఓటింగ్‌కు వస్తే పక్కా దర్వాజాలు బంద్ చేసే పాస్ చేస్తారు. ఇది కూడా తెలువనోడు మన ప్రధాని కావడం దౌర్భాగ్యం అంటూ విరుచుకు పడ్డారు. ప్రగతిపథంలో దూసుకుపోతున్న తెలంగాణకు సాయం చేయకుండా, ఈ రాష్ట్ర పుట్టుకనే ప్రశ్నిస్తున్నాడు. తెలంగాణ పుట్టుకనే ప్రశ్నిస్తున్న బీజేపీకి ఇక్కడ పుట్టగతులు ఉండాల్నా ఆలోచించుకోవాలి. మిషన్ భగీరథను సిగ్గులేకుండా కాపీ కొట్టి మనకు నిధులు ఇవ్వడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీహార్‌లో ఓ వ్యక్తి అకౌంట్లో రూ. 10 లక్షలు జమ అయ్యాయి. మోదీ పంపిండు అని ఆ పైసలతో ఇల్లు కట్టుకుండు. మోదీ పంపలేదు. అదంతా అబద్ధం.. పైసలు కట్టు అని బ్యాంకు అధికారి నిలదీస్తే ఆ వ్యక్తి దీక్ష చేసిండు. జన్ ధన్ ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానని మోదీ మాట మరిచారు. 2 కోట్ల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం ఇస్తానని చెప్పి మోసం చేశారు. ఉద్యోగాల గురించి మీడియా ప్రశ్నిస్తే.. మోదీ తెలివిగా సమాధానం చెప్పాడు. మీ సిరిసిల్ల హాస్పిటల్ ముందట పకోడి వేసుకోవడం ఉద్యోగం కదా? అని మోదీ అంటున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని మంత్రి కేటీఆర్ అన్నారు. మోదీకి సిగ్గు, నీతి అనేవి లేవని మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ గడ్డపై బీజేపీకి పుట్టగతులుండవని కేటీఆర్ జోస్యం చెప్పారు. బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఒక్క పైసా తీసుకురాలేదని, మిషన్ భగీరథను మోదీ సిగ్గు లేకుండా కాపీ కొట్టారని కేటీఆర్ అన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి?, మోదీని నమ్మడమే దేశం చేసిన తప్పు అని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నమో అంటే.. నమ్మించి మోసం చేసినోడని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బిల్లు సరిగ్గా ఇదే రోజు 8 ఏండ్ల క్రితం పార్లమెంట్‌లో పాస్ అయింది. ఈ శుభదినంన తోట ఆగయ్య ప్రమాణస్వీకారం చేయడం సంతోషించదగ్గ విషయం అని కేటీఆర్ కొనియాడారు. గీ తెలంగాణ లీడర్లకు తెలివిందా? నాయకత్వ సత్తా ఉందా? మీకు పరిపాలించే సీన్ ఉందా? అని సమైక్యవాదులు పలు రకాలుగా అడ్డగోలు వాదనలు చేశారు. విద్యుత్ సమస్య ఏర్పడుతదని ఓ సీఎం అన్నారు. కొత్త కొలువులు, కొత్త పెట్టుబడులే కాదు.. ఉన్న కొలువులు, పెట్టుబడులు వెనక్కిపోతాయని మరొకరు అన్నారు. ఇష్టమొచ్చిన మాటలు మాట్లాడారు. కానీ ఇవాళ 8 ఏండ్ల తర్వాత తెలంగాణ మోడల్ భారతదేశానికే దిక్సూచిగా మారింది. మన పథకాలను చాలా రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. ఇది కేసీఆర్ పరిపాలనకు నిదర్శనం. ఇవాళ మన అభివృద్ధిని చూసి భారతదేశమే అబ్బురపడుతోంది. ఇవాళ తెలంగాణ చేసిన పనిని, రేపు భారతదేశం అమలు చేస్తోందనే స్థాయికి ఎదిగామన్నారు. 60 ఏండ్లలో కాని పనులు ఆరేడు ఏండ్లలోనే అయ్యాయి. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. కేసీఆర్‌ను ఎవరైనా ఒక మాట అంటే ఊరుకునేది లేదంటూ మంత్రికెటిఆర్ ఘాటుగగానే హెచ్చరించారు. జనగామ, ఆర్మూర్‌లో బీజేపీ నాయకులను పొట్టుపొట్టు తన్నారు.

విరుచుపడాలి. కేసీఆర్ తెలంగాణకు ఏం తక్కువ చేసిండు అని బీజేపీ నాయకులను నిలదీయాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులపై మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజన్న సిరిసిల్లలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులుగా తోట ఆగయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హాజరై ప్రసంగించారు.గల్లీ టు ఢిల్లీ మనమే ఉన్నాం అని కేటీఆర్ తెలిపారు. అవులాగాడు, బేకూఫ్‌గాడు మాట్లాడితే బెదరొద్దు. ఏ నాయకుడు చేయని పని కేసీఆర్ చేసి తెలంగాణను అభివృద్ధి చేశారు. ఇదే సందర్భంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై మంత్రి కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే మోదీ వద్దకు వెళ్లి వేములవాడకు రూ. 1000 కోట్ల ప్యాకేజీ తీసుకురావాలని బండి సంజయ్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. బీజేపీ అంటే బక్వాస్ ఝూటా పార్టీ.. లొల్లి ఎక్కువ, చేసేది తక్కువ. అందుకే ఈ కొత్త పేరు పెట్టాం. బీజేపీ బట్టలిప్పి నగ్నంగా నిలబెట్టాలి. చండాలమైన బీజేపీ పద్ధతులను ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచి మూడేండ్లు అవుతోంది. ఈ కాలంలో మూడు పైసలు కూడా తేలేదు. మీ మోదీ పెద్ద పోటుగాడు కదా.. వేములవాడ రాజన్నకు పైసలు తీసుకురా. అయోధ్యకు ఇచ్చినప్పుడు ఇక్కడ ఎందుకు ఇవ్వరు. సిరిసిల్ల నేతన్నలకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. పాలమూరు, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వరు.
కర్ణాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తరు. మనం అరిచినా, గీ పెట్టినా కూడా మనకు జాతీయ హోదా ఇవ్వరు. మోదీ కేవలం ఉత్తర భారతానికే ప్రధాన మంత్రా? తెలంగాణ ప్రజల మీద ఎందుకింత వివక్ష? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణకు సాయం చేయకుండా అడ్డగోలు మాటలు మాట్లాడుతారు అని బీజేపీ నాయకులపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. మేడారం జాతరను మినీ కుంభమేళా అంటారు. ఐదారు రాష్ట్రాల నుంచి లక్షల మంది భక్తులు వస్తారు. అట్లాంటి జాతరకు కేంద్రం కేవలం రూ. రెండున్నర కోట్లు మాత్రమే ఇచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు రూ. 375 కోట్లు ఇచ్చారు. మనకు ముష్టి వేసినట్టు రూ. రెండున్నర కోట్లు ఇచ్చారు. కిషన్ రెడ్డి సిగ్గులేకుండా.. ఇది మినీ కుంభమేళా అని అంటారు.. కానీ నిధులు మాత్రం తీసుకురారు. కరీంనగర్‌కు ఒక ట్రిపుల్ ఐటీ కావాలని అడిగితే ఇవ్వలేదు. ఈ ఎనిమిదేండ్లలో తెలంగాణకు ఎన్ని విద్యాసంస్థలు ఇచ్చారు? అని కిషన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ ఓబులాపూర్‌లో జరుగుతున్న సమ్మక్క - సారలమ్మ జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా వన దేవతలకు కేటీఆర్ నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క - సారలమ్మకు మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు వచ్చిన భక్తులను కేటీఆర్ ఆప్యాయంగా పలుకరించారు. కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు యువత పోటీ పడ్డారు. మంత్రికి షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు భక్తులు ఆసక్తి చూపారు. కేటీఆర్ కూడా వారితో కలిసిపోయి.. సరదాగా సంభాషించారు. ఓ భక్తురాలు కేటీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని.. దీవించింది. ఈ సందర్భంగా కేటీఆర్ ఆమెతో ముచ్చటించారు. మంత్రివెంల ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ భానుప్రసాద్ తదితరులు ఉన్నారు.

## దేశానికి తెలంగాణ రైతు విధానాలు కావాలి

**దేశంయావత్తూ ఇప్పుడు కెసిఆర్ నాయకత్వం కోరుతోంది**
**మంత్రి వేముల ప్రశాంతరెడ్డి వెల్లడి**

నిజామాబాద్,ఫిబ్రవరి18: కెసిఆర్ అమలు పరుస్తున్న రైతు అనుకూల విధానాల వల్ల వ్యవసాయరంగంలో తెలంగాణ గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని మంత్రి వేములు ప్రశాంత్రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో దేశానికి కెసిఆర్ వంటి నాయకుడు ఎంతో అవసరం అని అన్నారు. కెసిఆర్‌కు ప్రధాని అయ్యే లక్షణాలు ఉన్నాయని, దేశం కూడా ఇదే కోరుకుంటోందని అన్నారు. ముఖ్యమంత్రిరైతుబంధు పథకం ద్వార పంటలసాగులో పెట్టుబడికోసం ప్రతిఏటా ఎకరానికి రూ.10వేల చొప్పున ఇప్పటివరకూ 50వేలకోట్లు రైతుల ఖాతాలు జమ చేసినట్టు వివరించారు. రైతుబీమా పథకాలు వ్యవసాయరంగంలో రైతు కుటుంబాలకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఆరువేలకు పైగా రైతు వేదికల ద్వారా వ్యవసాయ రంగంలో అధునాతన విధానాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేస్తూ వాటి పట్ల రైతుల్లో అవగాహన పెంపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో చూసినా రైతుల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇక్కడ కూడా రైతుల ఆత్మహత్యలు విపరీతంగా ఉండేవని కానీ కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా రైతులు లాభసాటి వ్యయసాయం చేస్తున్నారని అన్నారు. ఎంత అభివృద్ధి చేసినా రైతుల స్థితి అధ్వాన్నంగానే ఉందన్నారు. పంటసాగు నుంచి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల దాక రైతులు నిలువునా దోపిడికి గురవుతూనే ఉన్నారన్నారు. రైతుల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఏడేళ్లుగా ఆ దిశగానే కృషి చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయరంగం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగం ఎంతో ముందుందన్నారు. రైతుబంధు , రైతుబీమా పథకాలతో రైతుల ఆత్మహత్యలు బాగా తగ్గిపోయినట్టు తెలిపారు. సిఎం కెసిఆర్ నదులను సజీవం చేసి చూపారన్నారు. తెలంగాణలో అమలువుతున్న పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న డిమాండ్ పెరుగుతూ వస్తోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం వ్యవసాయరంగంలో తీసుకున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని దేశంలోని అనేక ప్రాంతల వారు చూసి అంటున్నారని మంత్రి అన్నారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం అంత ఆశామాషీ వ్యవహారం కాదన్నారు. రైతుబంధు , రైతుబీమాతోపాటు సాగునీటి పథకాలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణత పెరిగిందన్నారు.దేశానికి సిఎం కేసిఆర్ వంటి నాయకుడు అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పరిశ్రమలను ప్రోత్సహించడం వల్ల నిరుద్యోగ సమస్య తగ్గిందన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వడంతో అనేక పరిశ్రమలు తెలంగాణ వైపు చూస్తున్నాయని వెల్లడించారు. సిఎం కేసిఆర్‌కు రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ది చూసి ఆయా రాష్ట్రాల రైతుసంఘాల నేతల ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఇక్కడ అమలువుతున్న సంక్షేమ పథకాలను వారి రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని కోరతామని తెలిపారన్నారు. కెసిఆర్ వంటి సిఎం ఉండటం తెలంగాణ రైతుల అదృష్టం అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యాక్రమాలను జాతీయ స్థాయిలో అమలుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని కోరారు.

## ముచ్చింతల్‌లో నేడు శాంతి కళ్యాణం

**108 దివ్యదేశాల ఆలయాల్లో మూర్తులకు శాంతి**
**కేసీఆర్‌తో విభేదాలు అన్న ప్రసక్తే ఉత్పన్నం కాదు**
**ఆయన సహాయ సహకారాలతోనే ఇదంతా చేపట్టాం**
**తాను ప్రథమ సేవకుడని కేసీఆరే తెలిపారు: చినజీయర్**



హైదరాబాద్,ఫిబ్రవరి18: సహస్రాబ్ది ముగిసిన తరవాత ముచ్చింతల్‌లో శనివారం శాంతి కల్యాణం జరగనుందని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి తెలిపారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 108 దివ్యదేశాల ఆలయాల్లో మూర్తులకు శాంతి కల్యాణం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు శాంతి కల్యాణం జరగనుందని తెలిపారు. శాంతి కల్యాణ కార్యక్రమానికి అందరికీ ఆహ్వానం అందించామని చెప్పారు. అదే విధంగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావుతో తమకు విభేదాలు ఎందుకు ఉంటాయని.. ఆయన సహకారం ఉన్నందనే కార్యక్రమం? విజయవంతమైందని పేర్కొన్నారు. ఆయన సహకరాం లేకుండా ఈ కార్యక్రమం జరుగుతుందా అని అన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్.. 'తాను ప్రథమ సేవకుడినని తెలిపారని చిన్నజీయర్ స్వామి గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ రాకపోవడానికి అనారోగ్యం, పని ఒత్తిడి అవ్వొచ్చని అన్నారు. రేపు నిర్వహించే శాంతి కల్యాణానికి కూడా సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించామని తెలిపారు.అయితే ఆయన వస్తారో.. రారో చూడాలని చిన్న జీయర్‌స్వామి పేర్కొన్నారు. ప్రతిపక్షం, స్వపక్షం రాజకీయాల్లోనే ఉంటాయని అన్నారు. అందరూ సమతామూర్తిని దర్శించాలని తెలిపారు. తమకు అందరూ సమానమేనని చినజీయర్ స్వామి స్పష్టం చేశారు. శ్రీరామానుజ మహా విగ్రహావిష్కరణ సహస్రాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమానికి సీఎం కేసీఆర్ హాజరుకాలేదు. చినజీయర్ స్వామి తీరుతో కేసీఆర్ గుర్రుగా ఉన్నారనే ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని చినజీయర్ స్వామి కొట్టిపారేశారు. కేసీఆర్‌తో విభేదాలు లేవని తెలిపారు. సీఎం రాకపోవడానికి అనారోగ్యం లేదా.. పని ఒత్తిడి కారణం కావొచ్చని భావిస్తున్నానని చెప్పారు. శనివారం జరిగే శాంతి కల్యాణానికి కేసీఆర్‌ను ఆహ్వానించామని తెలిపారు. సీఎం సహకారం ఉన్నందుకే కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తాను ప్రథమ సేవకుడినని కేసీఆర్ అన్నారని చినజీయర్ స్వామి గుర్తుచేశారు. ముగింపు రోజు జరగాల్సిన శాంతికల్యాణాన్ని ఈ నెల 19కి వాయిదా వేస్తున్నట్లు చినజీయర్ స్వామి ప్రకటించారు. ఈ వాయిదా సీఎం కేసీఆర్ కోసమేనంటూ ప్రచారం సాగుతోంది. వాస్తవానికి ప్రధాని నరేంద్రమోదీ పర్యటన.. సీఎం కేసీఆర్, చినజీయర్ స్వామి మధ్య చిచ్చురేపినట్లు ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. శ్రీరామానుజ మహా విగ్రహావిష్కరణ శిలాఫలకంలో సీఎం కేసీఆర్ పేరు లేకపోవడంతోనే ఇది మొదలైంది. సీఎం పేరు లేని విషయంపై సమాచారం అధికార వర్గాల ద్వారా సీఎంవోకు ముందుగానే అందింది. అంతేకాదు.. కొందరు చినజీయర్ ఆశ్రమంలోని వారు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడం మంచిదనే సంకేతాలను సీఎంకు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఆగ్రహం చెందిన సీఎం కేసీఆర్.. ప్రధాని మోదీ పర్యటనకు దూరంగా ఉన్నారు. అప్పటినుంచి ఆయన కుటుంబ సభ్యులు కూడా ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూడలేదు.

## కనకపు సింహాసనంపై కూర్చున్న శునకం

**రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డ జీవన్ రెడ్డి**
**రేవంత్ బర్త్‌డేను క్రిమినల్స్‌డేగా పాటిస్తామని ప్రకటన**

హైదరాబాద్,ఫిబ్రవరి18:రేవంత్‌ను కనకపు సింహాసనంపై కూర్చున్న శునకంతో పోల్చుతూ.. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిపై పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. చెప్పేవి జోకర్ మాటలు.. చేసేవి బ్రోకర్ పనులనీ, ఊరసవెల్లికి వంశోద్ధారకుడివి అంటూ మండిపడ్డారు. టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం తెలంగాణగాంధీ, రాష్ట్రం పాలిట దేవుడు సీఎం కేసీఆర్ జన్మదినాన్ని తెలంగాణ ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా జరుపుకున్నారన్నారు. రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొనగా.. కేసీఆర్ పుట్టిన రోజును నిరుద్యోగ దినంగా పాటించాలని సన్నాసి పిలుపునిచ్చాడంటూ మండిపడ్డ ఆయన.. రేవంత్ బర్త్‌డేను నేరస్తుల దినోత్సవంగా ప్రకటించాలని పిలుపునిస్తున్నానన్నారు. పాలక, ప్రతిపక్షాలు నేతల పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పుకోవడం ఆనవాయితీ అని.. మోదీ, సోనియా సైతం పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోరా? అని ప్రశ్నించారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు రేవంత్ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీని మింగిస్తాడన్నారు. అంగీలు, లాగులు మార్చినట్టు పార్టీలు మార్చే రేవంత్‌రెడ్డిని చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయన్నారు. మొదట బీజేపీలోకి, తర్వాత టీఆర్‌ఎస్‌లోకి జంప్ చేశాడని.. ఆయన చిల్లర బుద్ధులు మా దగ్గర నడవలేదని, దీంతో టీడీపీ పంచన చేశాడని ఆరోపించారు. టీడీపీ



దివాలా తీయడంతో ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి పీసీసీ అధ్యక్షుడి పేరుతో గాంధీ భవన్ గాడ్సే అయ్యిందని జీవన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు కండ్లలో ఆనందం చూసేందుకు కేసీఆర్‌ను తిట్టడమే పెట్టుకున్నాడన్నారు. కానిస్టేబుల్ చేతిలో ఉండే లాఠీ అంత లేని.. లూటీవాలాకు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఉందా? అని ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షుడు అయిన రేవంత్.. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై విషం కక్కడం తప్పా ఏనాడైన ప్రజా సమస్యల గురించి మాట్లాడావా? అని నిలదీశారు. రేవంత్ వచ్చాక తిట్టుకోవడం, నెట్టుకోవడం, కొట్టుకోవడం తప్ప కాంగ్రెస్‌లో ఏందన్నారు. రేవంత్ వృత్తి బ్లాక్ మెయిలింగ్ అనీ, ప్రవృత్తి మనీ గెయినింగ్ అని విమర్శించారు. కేసీఆర్ ఎడమకాలి చెప్పును సైతం తాకే అర్హతలేదన్నారు. చట్టవ్యతిరేకంగా పనులు చేస్తే ఎవరినైనా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్నారు. దానికి రేవంత్‌రెడ్డికి మినహాయింపు లేదన్నారు. దసరా, రంజాన్, క్రిస్టమస్‌లా కేసీఆర్ బర్త్ డేను తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ప్రభుత్వానికి లేఖ రాస్తానన్నారు. తెలంగాణ గాంధీకి వందశాతం గౌరవం ఇవ్వాల్సిందేనని, కేసీఆర్‌ను సంస్కార హీనంగా తిడితే ఎవరినైనా జైలుకు పంపాల్సిందేనన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే ఆగమవుతారని, ఉరికిచ్చి కొడతామని జీవన్‌రెడ్డి హెచ్చరించారు.

## అక్షరదీక్షిత జాతీయ అవార్డుకు 'ఆదిరెడ్డి' ఎంపిక

**కొడిమ్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా విధులు నిర్వహిస్తున్న ఏనుగు ఆదిరెడ్డి ని అక్షర దీక్ష జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధ్యక్షులు రమాదేవి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి పాఠశాలలో హరితహారం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం, పాఠశాలకు ప్రహరీ గోడ, గేటు నిర్మించడం, కలర్స్ వేయడం, అందమైన బొమ్మలు వేసి డ్రాయింగ్ చేయడం, కిచెన్ షెడ్ కి రేకులు తదితర పనులను దాతల సహాయంతో పాఠశాలను అభివృద్ధి చేయడం వలన ఈ అక్షర దీక్ష జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధ్యక్షులు రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేసారు.





మెట్‌పల్లిలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 283 జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్య సాగర్ రావు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్, గ్రంథాలయ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, రైతు బంధు జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్రావు, ఎంపీపీ లు సాయిరెడ్డి, నారాయణ, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, నియోజకవర్గ నాయకులు, గిరిజన సోదరులు, అధికారులు తదితరులు.

## హెల్త్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్

**హైదరాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** హెల్త్ కమిషనర్ వాకటి కరుణ నిశుక్రవారం హైదరాబాద్ లో కలిసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. రాయికల్ మండల ఒడ్డే లింగాపూర్ లో ప్రైమరీ హెల్త్ సెంటర్ నీ త్వరగా ప్రారంభించాలని,బడ్జెట్ సైతం



కేటాయించాలని,అందత్వ నివారణలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాల ఏర్పాటు చేయటం ద్వారా కంటి శస్త్ర చికిత్సలు అందుబాటులో కి వస్తాయని,మాతా శిశు కేంద్రంలో సైతం అవసరమైన పరికరాల ఏర్పాటుపై వినతి పత్రాన్ని అంద చేయగా సానుకూలంగా స్పందించిన హెల్త్ కమిషనర్.

## కాంగ్రెస్ విద్యార్థి నేత బల్మూరి వెంకట్ అరెస్ట్

**కరీంనగర్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** కాంగ్రెస్ విద్యార్థి నేత ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ను జమ్మికుంట పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ



ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా బల్మూరి వెంకట్ గాడిదను తీసుకువచ్చి జన్మదిన వేడుకలు జరిపారని, అయితే గాడిదను దొంగిలించి చిత్రహింసలకు గురిచేశారు అని ఆయనపై కేసు నమోదు చేశారు. కరీంనగర్ డీసీపీ శ్రీనివాస రావు మాట్లాడుతూ.... బల్మూరి వెంకట్ గాడిదను దొంగిలించి చిత్రహింసలు చేశారని పిర్యాదు అందిందని, వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి జమ్మికుంట పోలిస్టేషన్ కు తరలించామని అన్నారు. గాడిద ఎవరిది, ఎక్కడి నుండి తీసుకువచ్చారు? తెలియజేయడం లేదని అందుకే మూగ జీవుల సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## రాము పుట్టినరోజు, నిత్యావసర సరుకుల పంపిణీ

**జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో జనగామ ఇండస్ట్రియల్ అను ఐస్ క్రీమ్ ఆవరణలో మొక్కలు నాటారు. రాజేశ్వరి వృద్ధాశ్రమం లో అన్నప్రసాద వితరణ చేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరికి నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులుతో పాటు గందె వేణు, బిజ్జాల నవీన్, మాదంశెట్టి రమేష్



చంద్ర (రాము), గొడిశాల శివరామకృష్ణ, పులిగిల్ల సంజయ్, పరుష సిద్దయ్య, జండా సాంబశివరావు, బుస కేదారి, అయితా శరత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



రాయికల్ మండల తాట్లవాయి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించిన భాజపా జిల్లా నాయకుడు మదన్ మోహన్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సంధ్యరాణి. పాల్గొన్న గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, అల్యానాయక్, గ్రామ సర్పంచ్ నందు నాయక్, బిజెపి సీనియర్ నాయకులు బాశెట్టి గంగారెడ్డి, సామల సతీష్, నర్సయ్య

### రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని వెల్గటూర్ జాతరలో నిలువెత్తు బంగారం సమర్పించి

## సమ్మక్క-సారలమ్మలను కోరుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచి ప్రజలను అన్నివిధాలా



కాపాడాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వనదేవతలను కోరారు. సమ్మక్క-సారలమ్మ జాతరలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్ లో జరుగుతున్న సమ్మక్క, సారలమ్మ జాతరకు నాయకులతో కలిసి శుక్రవారం వెళ్లి ప్రత్యేక పూజలు చేసి బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... గిరిజన వన దేవతల జాతర గతంలో మేడారంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగేదని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకునేవారని, నేడు పల్లెలు, పట్టణ పరిసరప్రాంతాల్లో సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని అన్నారు. ప్రజల్లో భక్తిభావం పెంపొందడం శుభపరిణామమని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వెంట డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగా రావు, తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ నిర్ధారణ పథకం పనులను పరిశీలించిన నాబార్డ్ అధికారి అనంత్ పాట్నాన్

**మంథని ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మంథని మండలంలోని ఆరేంద గ్రామంలో జాతీయ వ్యవసాయ



గ్రామీణాభివృద్ధి బ్యాంకు "నాబార్డ్" నిధులతో జరుగుతున్న వాతావరణ నిర్ధారణ పథకం మొదటి విడతలో జరిగిన పనులను, పరాంఫండులు, వేసవిలో దున్నిన దుక్కులు, సేంద్రియ పందిరి కూరగాయల సాగును శుక్రవారం నాబార్డ్ కరీంనగర్ జిల్లా క్లస్టర్ అధికారి పాట్నాన్ అనంత్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ రైతు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయం చేసి ఆర్థికంగా ఎదగడంతో పాటు ఆదర్శంగా మారాలని, రైతు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు "నాబార్డ్" ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. రైతులు సేంద్రియ పందిరి కూరగాయల సాగు చేసి అధిక దిగుబడి సాధించాలని తెలిపారు.

మొదటి విడత పనులు పూర్తయినందున రెండవ విడత పనులు త్వరగా పూర్తి చేయాలని వీడబ్లుసి కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యదర్శి పి.సంపత్ కుమార్, ఆరేంద సిపిపి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి పోచమ్మ, కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారు హక్కుల సంస్థ జిల్లా స్థాయి సమావేశం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** వినియోగ దారు హక్కుల సంస్థ – జిల్లా కో–ఆర్డినేటర్ నీల నాగరాజు అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్%డ%బి గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈ సమావేశానికి సి. ఆర్.ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు



డా.ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 24 రాష్ట్రాలలో ఈ సంస్థ విజయవంతంగా పనిచేస్తున్నదని, ఈ సంస్థ పరిధిలో సివిల్ సప్లై విభాగం, తూనికలు కొలతల విభాగం, ఫుడ్ సేఫ్టీ మరియు డ్రగ్ డిపార్ట్మెంట్, విద్యా విభాగం వుంటాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లలలో పనిచేస్తుందని అన్నారు. వినియోగదారునికి ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ సీఆర్ఓ ప్రత్యక్షమౌతుందని అన్నారు. 2010 సం.లో ఏర్పాటు ఐనా భారత దేశంలో అతిపెద్ద ఎన్జీఓ అని అన్నారు. అలాగే సమావేశంలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక గూర్చి చర్చ, జిల్లాలో అవగాహన తరగతులు నిర్వహణ, వినియోగదారుల హక్కుల గురించి, బాధ్యతలు గూర్చి అవగాహన ప్రోగ్రామ్ లపై మరియు భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన లాంటి అనేక విషయాలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా జిల్లా కోఆర్డినేటర్ నీల నాగరాజు మాట్లాడుతూ, ఒక దేశ ఆర్థిక వ్యవస్థలో వినియోగదారుడు కీలక పాత్ర వహిస్తాడని ప్రతీ మనిషి ఒక వినియోగదారుడే అని, అదే విధంగా సంస్థ ప్రధాన లక్ష్యంగా లోప భూయిష్ట వస్తువులు, మోస పూరిత వాణిజ్య పద్ధతులు, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఈ సంస్థ పనిచేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్, జిల్లా కో ఆర్డినేటర్ నీల నాగరాజు, జిల్లా నాయకులు అశోక్, చెట్టబోయిన స్వామి, సాగ రాములు, శ్రీనివాస్, సురేష్, రవి, వేణుగోపాల్, బాలరాజు, మల్లేష్ తదితరులు హాజరయ్యారు.

## నారసంహుల రామస్వామికి నివాళులు అర్పించిన జరసం

**జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** ఇటీవల మృతి చెందిన ప్రజా వాగ్గేయకారులు, విశ్రాంత ఉపాధ్యాయులు నారసింహుల రామస్వామి యాది సభ జనగామ



రచయితల సంఘం (జరసం) ఆధ్వర్యంలో పాత స్కాలర్స్ గ్రామర్ స్కూల్ వేదికగా ఘనంగా నివాళులు అర్పించారు. జరసం అధ్యక్షుడు పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రామస్వామి కళారంగంలో చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ తొలి మలి విడత ఉద్యమాల్లో పాల్గొని స్వరాష్ట్ర ఆకాంక్షను కలం గళం బలంగా వినిపించిన రామస్వామి మరణం కళారంగానికి తీరని లోటని పేర్కొన్నారు. రామస్వామి నేటి తరం కళాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈకారర్యక్రమంలో కవులు, కళాకారులు జి.కృష్ణ, సాంబరాజు యాదగిరి, రెడ్డి రత్నాకర్ రెడ్డి, పెట్లోజు సోమేశ్వరాచారి, జంగ వీరయ్య, లగిశెట్టి ప్రభాకర్, టి.రామచంద్రం, చిలుమోజు సాయికిరణ్, గొౌలుసుల నర్సయ్య తదితరులు పాల్గొనగా కవి జోగు అంజయ్య రామస్వామి గురించి రాసిన గీతం పాడి వినిపించారు. అలాగే కవి, గాయకులు మారోజు ప్రేమానందం రాసి పాడిన గీతం వాట్సప్ లో పంపినది వినిపించారు. జరసం ప్రధాన కార్యదర్శి అయిలా సోమ నర్సింహచారి స్వాగతం పలికి వందన సమర్పణ చేశారు.

## తహసీల్దార్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు

**జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ తహశీల్దారుగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన నవీన్ ను శుక్రవారం మాల మహానాడు నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. మాల మహానాడు జగిత్యాల నియోజకవర్గ



అధ్యక్షులు కోడిపెల్లి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్రా రాజు తోపాటు నాయకులు భోగే సాయికుమార్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇదివరకు పనిచేసిన ప్రాంతాల్లో ప్రజలకు మీసేవలు అభినందనీయమని అదే తరహాలో రూరల్ తహసిల్ పరిధిలోని ప్రజలకు అందించాలని కోరారు. జగిత్యాల రూరల్ తహశీల్దారుగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన నవీన్ ను శుక్రవారం మాల మహానాడు నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.

రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. మాల మహానాడు జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కోడిపెల్లి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్రా రాజు తోపాటు నాయకులు భోగే సాయికుమార్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదివరకు పనిచేసిన ప్రాంతాల్లో ప్రజలకు మీసేవలు అభినందనీయమని అదే తరహాలో రూరల్ తహసిల్ పరిధిలోని ప్రజలకు అందించాలని కోరారు.



చింతకుంటలో సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న కొత్తపల్లి మండల ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ దంపతులు, జెడ్పిటిసి పిట్టల కరుణ రవీందర్ ఎంపిటిసిలు తిరుపతి నాయక్, పట్టం శారద లక్ష్మీనారాయణ

## యువ ఓటర్లకు ఓటు ప్రాముఖ్యత

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** శనివారం ఉదయం 10.30 గం.లకు సబ్–కలెక్టర్ కార్యాలయం మెట్ పల్లి సమావేశ మందిరంలో "యువ ఓటర్లకు–ఓటు ప్రాముఖ్యత" గూర్చి సంబంధిత విద్యాసంస్థల అధిపతుల ద్వారా అవగాహన కల్పించుటకుగాను, ముందు ప్రభుత్వ/ప్రవేటు పాఠశాలలు, జూనియర్ %డ% డిగ్రీ కళాశాలల ప్రధానోపాధ్యాయులు %డ% ప్రిన్సిపల్స్ తో సమావేశం ఏర్పాటు



చెయ్యడం జరిగింది. కనుక మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రభుత్వ/ ప్రైవేట్ స్కూల్ హెడ్ మాస్టర్ లకు, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్స్ లు వచ్చి ఇట్టి కార్యక్రమంలో పాల్గొనవలెనని తహసీల్దార్ మహేశ్వర్ తెలిపారు.

## రైల్వే స్టేషన్ నుండి ఆర్.టి.సి. చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ

**జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** జీడిమెట్లలో సోను కౌరు అనే సహెూదరిని అతి దారుణంగా అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురుద్వార్ సింగ్ సభ జనగామ కమిటీ అధ్వర్యంలో శుక్రవారం జనగామలో రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ




నిర్వహించారు. అగ్రకులాల మహిళలకి ఒక న్యాయం, మిగతా కులాల మహిళలకి ఒక న్యాయమా? అంటూ పలువురు ఈ సందర్భంగా ప్రశ్నించారు.. ఏ మతంలోనైనా ఏ కులంలోనైనా ఉన్న మహిళకు ఇలాగా చేస్తే కఠినంగా శిక్షించాలని అన్నారు. ఆమె ఆత్మ శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యం, మంతెన మణి, మంగళంపల్లి రాజు, పిట్టల రాజు,శంకర్ సింగ్, జగన్ సింగ్, రంజిత్ సింగ్, ధార సింగ్, నారాయణ సింగ్, బల్వీర్ సింగ్, శంశేర్ సింగ్, సేవా సింగ్, లకన్ సింగ్, అజిత్, నగేష్, యాక స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మల దర్శనానికి తరలివచ్చిన లక్షలాది జనం

**మేడారం ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మొక్కులు చెల్లించుకున్న భక్తులు. అమ్మవార్లు నేడు వనప్రవేశం చేయనున్నారు. నేటితో ముగియనున్న తెలంగాణ కుంభ మేళా సమ్మక్క సారలమ్మ వేడుకలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేడుక శుక్రవారం చివరి దశకు చేరుకుంది. శు



క్రవారం లక్షల సంఖ్యలో ప్రజలు తరలి రాగా ఇసుకేస్తే రాలనంతగా జనంతో జాతర ప్రాంగణ నిండిపోయింది. భక్తులు తలనీలాలు నిలువెత్తు బంగారాలు (బెల్లం) కానుకలతో అమ్మవారిని దర్శించుకున్నారు. రెండేళ్ల కొకసారి వచ్చే సమ్మక్క తల్లి చల్లగా చూడాలని కోరుకున్నారు. తిరిగి రెండు సంవత్సరాలకు మళ్లీ వచ్చి దర్శనం చేసుకుంటామని పిల్లాపాపలతో పాడి పంటలతో గొడ్డూ, గోదలతో అందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. వారి మొక్కులు తీర్చుకున్నారు.



భారతీయ జనతా యువ మోర్చ చిగురుమామిడి మండల ఉపాధ్యక్షుడిగా సందెవేని నగేష్

# భక్తులతో కిటకిటలాడిన లింగంపల్లి సమ్మక్క సారలమ్మ జాతర

**చిల్పూర్ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** మండలంలోని లింగంపల్లి శ్రీసమ్మక్క సారలమ్మ జాతర వైభవంగా వేల కొద్ది మంది భక్తులతో కనుచూపు మేరలో భక్తుల రద్దీతో ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర శ్రీసమ్మక్క సారలమ్మ జాతరలో సంప్రదాయంగా శివసత్తులు శ్రీసమ్మక్క సారలమ్మను గద్దెపైకి ఎక్కించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు నిలువెత్తు బంగారం సమర్పించి



దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు జనగాం స్టేషన్ఘన్పూర్ హుస్నాబాద్ హనుమకొండ నియోజకవర్గల నుండి వేలాది భక్తులు ఎత్తు బంగారంతో ఊరేగింపుగా తీసుకొచ్చి దేవతలకు సమర్పించారు. వన దేవతల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయ చైర్మన్ మోతే శ్రీనివాస్ మరియు ఎండోమెంట్ ఆఫీసర్ భారతి గారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. గద్దెల ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. జాతర వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై రమేష్ నాయక్.

# శ్రీ రేణుక పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ కంఠమ మహేశ్వర విగ్రహం, శ్రీమాతా విగ్రహం, బేతాళుని అల్లు బండ ప్రతిష్టాపన,







గౌడ శెట్టి వారి మంత్రోచ్చారణ తో ఘనంగా ప్రతిష్టాపన జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘ కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా పూజించడం జరిగింది. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ రేణుక పుట్ట ఎల్లమ్మ మాత ప్రతిష్టాపన భాగంలో చందాల ఇచ్చిన భక్తులందరికీ దర్శనానికి వచ్చిన భక్తులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

# భారత్ ఉక్రెయిన్ మధ్య విమాన సర్వీసులు

### మూడ్రోజుల పాటు నడపున్న ఎయిరిండియా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి18:** భారత్-ఉక్రెయిన్ మధ్య వచ్చే వారం నుంచి విమాన సర్వీసులు నడవనున్నాయి. ఈ క్రమంలో... ఎయిరిండియా బుకింగ్ కార్యాలయాలు, అధీకృత ట్రావెల్ ఏజెంట్లు, వెబ్సైట్, కాల్ సెంటర్ల ద్వారా ఈ టికెట్ బుకింగ్లు మొదలు కానున్నాయి. రష్యా-ఉక్రియిన్ ఉద్రక్తతల నేపథ్యంలో... ఉక్రెయిన్ ప్రాంతానికి విమాన సర్వీసులను భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. తూర్పు ఐరోపా దేశమైన ఉక్రెయిన్లో పరిస్థితిపై నాటో దేశాలు సహా రష్యా మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో... వివిధ ప్రాంతాలకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా... టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా... భారత్- ఉక్రెయిన్ మధ్య మూడు విమాన సర్వీసులను నడపనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఈ విమానాలు ఈ నెల22, 23, 24 తేదీల్లో నడవనున్నాయి. మూడు విమానాలు ఉక్రెయిన్లోని బోరిస్పిల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కానున్నాయి. ఎయిర్ ఇండియా బుకింగ్ కార్యాలయాలు, వెబ్సైట్, కాల్ సెంటర్లు, అధీకృత ట్రావెల్ ఏజెంట్ల ద్వారా టిక్కెట్ బుకింగ్లు జరుగుతాయని ఎయిరిండియా... ట్విట్టర్ ప్రకటనలో వెల్లడించింది. మరోవైపు ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు వెంటనే స్వదేశానికి రావాలని కేంద్రం ఇప్పటికే సూచించింది.

# దుర్గాపూర్ స్టీల్ప్లాంట్లో గ్యాస్లీక్

### ముగ్గురు మృతి చెందారని వెల్లడి

**కోల్కతా,ఫిబ్రవరి18:** పశ్చిమబెంగాల్లోని దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్లో శుక్రవారం మధ్యాహ్నం దుర్ఘటన చోటుచేసుకుంది. గ్యాస్ లీక్ కావడంతో కనీసం ముగ్గురు మృతి చెందారు, పలువురు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. వీరి పరిస్థితి నెలకడగా ఉందని తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, స్టీల్ ఎలాంట్లోని వాక్యూమ్ ఆక్సిజన్ యూనిట్ లోపల చిక్కుకుని ముగ్గురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. వారిని బయటకు తీసుకువచ్చి ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఎ÷-లాంట్లో సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కాగా, 2017లోనూ దుర్గాపూర్ స్టీల్ ఎలాంట్లో గ్యాస్ లీక్ అయి ఇద్దరు కాంట్రాక్ట్ వర్కర్లు దుర్మరణం పాలయ్యారు. మరో ఐదుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీనికి ముందు, 2010లో ఎలాంట్లోని మిథేన్ లీక్ కావడంతో 27 మంది అస్వస్థతకు గురయ్యారు. అయితే, గ్యాస్ లీక్ వార్తలను అప్పట్లో అధికారులు తోసిపుచ్చారు. ఫర్నేస్ సమీపంలో వాయువుల ఘాటు పెరగడంతో వర్కర్లు ఇబ్బంది పడినట్టు తెలిపారు.

# 24న బయో ఏషియా సదస్సు

### బిల్గేట్స్తో చాట్ చేయనున్న కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి18:** లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ ఇండస్ట్రీస్తో జరిగే ఈ యేటి బయోఏషియా సదస్సులో మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్ గేట్స్ పాల్గొననున్నారు. వర్చువల్గా జరిగే ఆ సదస్సులో తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కూడా పాల్గొంటారు. ఆ సమావేశంలో లైఫ్ సైన్సెస్ గురించి గేట్స్తో మంత్రి కేటీఆర్ చాట్ చేయనున్నారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి బయోఏషియా సదస్సు జరగనున్నది. కోవిడ్19 మహమ్మారి వేళ గత రెండేళ్ల అనుభవాలు.. హెల్త్కేర్లో కొత్త ట్రెండ్స్.. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యవ్యవస్థను ఎలా బలోపేతం చేయాలన్న అంశాలపై బిల్ గేట్స్, కేటీఆర్ మధ్య సంభాషణ జరగనున్నది.

# కనకపు సింహాసనంపై కూర్చున్న

## రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డ జీవన్ రెడ్డి

## రేవంత్ బర్త్‌డేను క్రిమినల్స్‌డేగా పాటిస్తాం అని ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి18:** రేవంత్‌ను కనకపు సింహాసనంపై కూర్చున్న శునకంతో పోల్చుతూ.. టీపీపీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిపై పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. చెప్పేవి జోకర్ మాటలు.. చేసేవి బ్రోకర్ పనులనీ, ఊరసవెల్లికి వంశోద్ధారకుడివి అంటూ మండిపడ్డారు. టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం తెలంగాణగాంధీ, రాష్ట్రం పాలిట దేవుడు సీఎం కేసీఆర్ జన్మదినాన్ని తెలంగాణ ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా



జరుపుకున్నారన్నారు. రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొనగా.. కేసీఆర్ పుట్టిన రోజును నిరుద్యోగ దినంగా పాటించాలని సన్నాసి పిలుపునిచ్చాడంటూ మండిపడ్డ ఆయన.. రేవంత్ బర్త్‌డేను నేరస్తుల దినోత్సవంగా ప్రకటించాలని పిలుపునిస్తున్నానన్నారు. పాలక, ప్రతిపక్షాలు నేతల పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పుకోవడం ఆనవాయితీ అని.. మోదీ, సోనియా సైతం పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోరా? అని ప్రశ్నించారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు రేవంత్ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీని మింగిస్తాడన్నారు. అంగీలు, లాగులు మార్చినట్టు పార్టీలు మార్చే రేవంత్‌రెడ్డిని చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయన్నారు. మొదట బీజేపీలోకి, తర్వాత టీఆర్ఎస్‌లోకి జంప్ చేశాడని.. ఆయన చిల్లర బుద్ధులు మా దగ్గర నడవలేదని, దీంతో టీడీపీ పంచన చేశాడని ఆరోపించారు. టీడీపీ దివాలా తీయడంతో ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి పీసీసీ అధ్యక్షుడి పేరుతో గాంధీ భవన్ గాడ్సే అయ్యిందని జీవన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు కండ్లలో ఆనందం చూసేందుకు కేసీఆర్‌ను తిట్టడమే పెట్టుకున్నాడన్నారు. కానిస్టేబుల్ చేతిలో ఉండే లాఠీ అంత లేని.. లూటీవాలాకు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఉందా? అని ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షుడు అయిన రేవంత్.. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై విషం కక్కడం తప్పా ఏనాడైన ప్రజా సమస్యల గురించి మాట్లాడావా? అని నిలదీశారు. రేవంత్ వచ్చాక తిట్టుకోవడం, నెట్టుకోవడం, కొట్టుకోవడం తప్ప కాంగ్రెస్‌లో ఏందన్నారు. రేవంత్ వృత్తి బ్లాక్ మెయిలింగ్ అనీ, ప్రవృత్తి మనీ గెయినింగ్ అని విమర్శించారు. కేసీఆర్ ఎడమకాలి చెప్పును సైతం తాకే అర్హతలేదన్నారు. చట్టవ్యతిరేకంగా పనులు చేస్తే ఎవరినైనా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్నారు. దానికి రేవంత్‌రెడ్డికి మినహాయింపు లేదన్నారు. దసరా, రంజాన్, క్రిస్టమస్‌లా కేసీఆర్ బర్త్ డేను తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ప్రభుత్వానికి లేఖ రాస్తానన్నారు. తెలంగాణ గాంధీకి వందశాతం గౌరవం ఇవ్వాల్సిందేనని, కేసీఆర్‌ను సంస్కార హీనంగా తిడితే ఎవరినైనా జైలుకు పంపాల్సిందేనన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే ఆగమవుతారని, ఉరికిచ్చి కొడతామని జీవన్‌రెడ్డి హెచ్చరించారు.

## రెరా నిబంధనలు

# పాటించకుంటే కఠిన చర్యలు

### రియల్టర్లకు స్పష్టం చేసిన సిఎస్ సోమేశ్ కుమార్

**హైదరాబాద్,ఫిబ్రవరి18** తెలంగాణలో రియల్ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్ రెరా నిబంధనలు పాటించని రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం క్రెడాయ్, ట్రడాయ్, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ తదతర సంస్థలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ లో వ్యక్తిగత షేర్, రియల్ ఎస్టేట్ వెంచర్లకు సంబంధించి ప్రీలాంచ్ వంటి వాటిలో పలువురు రెరా నిబంధనలు పాటించడం లేదన్న అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రెరా నిబంధనలు పాటించని వ్యక్తులు, కంపెనీలు, డెవలర్స్ తాము చేసే వ్యాపారంలో తప్పని సరిగా నిబంధనలు పాటించాల్సిందేనని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక టీమ్ ను ఏర్పాటుచేసి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా, క్రెడాయ్ సహకారంతో మున్సిపల్, రిజిస్ట్రేషన్, ఐపిఆర్ డిపార్ట్ మెంట్ పెద్దయెత్తున ప్రచారాన్ని నిర్వహించనున్నట్టు సీఎస్ తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, కొనుగోళ్లకు సంబంధించి రెరా నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అన్నవిషయాల పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దయెత్తున ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దీని ద్వారా మోసాలకు పాల్పడే నిర్మాణ దారుల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూస్తామన్నారు. అక్రమాలకు పాల్పడే రియల్టర్లపై కఠిన చర్యలకు తాము కూడా సహకరిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. టౌన్ ఎలానిం, రిజిస్ట్రేషన్, డిపార్టమెంట్లతో ఒక ఎక్స్ పర్ట్ కమిటీ ఏర్పాటు చేస్తామని క్రెడాయ్ ప్రతినిధుల నుంచి సలహాలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రిజిస్ట్రేషన్ శాఖ అడిషనల్ డీజీ శేషాద్రి, జీహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్ కుమార్, జీహెచ్ఎంసి సీసీపి దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ ఎలానింగ్ బాలకృష్ణ, డిటీసీపి విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం తీరుపై నేడు లెఫ్ట్ పార్టీల సదస్సు

### వివిధ అంశాలపై సమగ్ర చర్చ

### జిల్లాల విభజనపై అఖిలపక్షం అవసరం

**విజయవాడ,ఫిబ్రవరి18:** కేంద్రం చేస్తున్న అన్యాయాలపై ఫిబ్రవరి 19న వామపక్షాల సదస్సు జరుగుతుందని, 20వ తేదీన ప్రత్యేక హోదాసాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తుందని సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలును పూర్తిగా విస్మరించిందని చెప్పారు. వివాదాల పరిష్కార సబ్‌కమిటీలో ప్రత్యేక హోదా అజెండా తొలుత పెట్టి తరువాత తీసేసి దగా చేసిందని వివరించారు. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతోందన్నారు. హిజాబ్ పేరుతో దాడులు ప్రోత్సహిస్తోందని, బాలికల విద్యాహక్కును మతం పేరుతో దెబ్బతిస్తోందన్నారు. జిన్నా టవర్‌లాంటి కట్టడాలను వివాదాస్పదం చేస్తోందని అన్నారు. బిజెపి మతోన్మాద చర్యలకు ఊతమిచ్చే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు వ్యవహరించడం సరికాదన్నారు. మూడు రాజధానుల వివాదానికి స్వస్తి చెప్పి అమరావతిలోనే కొనసాగించాలని, అభివృద్ధి చేయాలని, కర్నూలులో హైకోర్టును స్థాపించాలని పేర్కొన్నారు. ఆశా, అంగన్‌వాడీలు కూడా ఆందోళనకుసిద్ధపడుతున్నారని వారిపై కక్షసాధింపులు మానుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో ఆశా వర్కర్ల వివరాలు పోలీసులు సేకరిస్తున్నారని, నిరసన వ్యక్తం చేయడం నేరమన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహించారు. ఇళ్లు, కార్యాలయాలకు వెళ్లి వివరాలు సేకరించాల్సిన అవసరం పోలీసులకు ఏముందని ప్రశ్నించారు.. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టకుపోకుండా నిరసనలు వ్యక్తం చేస్తున్న వారితో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే పద్ధతిలో ప్రభుత్వం ముందుకుపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సివస్తుందని హెచ్చరిం చారు. జిల్లాల విభజనపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సిపిఎం కోరుతోంది. కొత్త జిల్లాల ఏర్పాటును స్వాగతిస్తూనే ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన మార్పులు చేయాలని కోరారు. గిరిజనుల ప్రయోజనాలు, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని రంపచోడవరం కేంద్రంగా రంపచోడవరం, పోలవరం నియోజక వర్గాలోని గిరిజన మండలాలు, షెడ్యూలు ప్రాంతంగా ప్రకటించ వలసిన గిరిజన గ్రామాలను కలుపుకుని ప్రత్యేక ఆదివాసీ జిల్లా ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానించింది. వ్యవసాయం, ఉపాధిహామీ, ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి సంక్షేమం, విద్య, వైద్య రంగాలకు నిధులు కోత పెట్టడంవల్ల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వనరులనూ కేంద్రం కొల్లగొడుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాల్సిన లక్ష కోట్ల గ్రాంటును రుణంగా మార్చి సవాలక్ష షరతులు విధించి ప్రజలపై భారాలు మోపడాన్ని ప్రతిఘటించాలని, ప్రజలకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరుపున విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం, డిస్కాములను ప్రైవేటుపరం చేయడం వంటి విద్యుత్ సంస్కరణలు స్వావలంబనకు, అభివృద్ధికి గొడ్డలిపెట్టని పేర్కొన్నారు. కేంద్రం షరతులను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని అన్నారు. ప్రజలపై మోపుతున్న భారాలను తక్షణం నిలిపేయాలన్నారు. జెన్‌కో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇంజనీర్లు, ఉద్యోగులు జెఎసిగా ఏర్పడి చేస్తున్న పోరాటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సంపూర్ణ సంఘీభావం ప్రకటించినట్లు తెలిపారు.



జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ వారి నివాసంలో కలిసి అంబారిపేట వేంకటేశ్వర స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదం అందజేసిన సర్పంచ్ గంగాధర్, ఉపసర్పంచ్ నారాయణ, ఆలయ చైర్మన్ నాగరాజు

# రన్నింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు కోరుతూ విద్యా శాఖ మంత్రికి వినతి

**హైదరాబాద్ /జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్



కుమార్. జగిత్యాల పట్టణంలో ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీ మైదానం లో రన్నింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధుల మంజూరు, జగిత్యాల ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణం మరియు హాస్టల్ లో వసతి సౌకర్యాల మెరుగుపరచడానికి నిధుల కేటాయింపు, ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కాలేజి యందు మూడు అదనపు తరగతి గదుల నిర్మాణానికి, టాయిలెట్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి నిధుల కేటాయింపుపై సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మేడారంలో మొక్కులను చెల్లించుకున్న మంత్రి గంగుల

**కరీంనగర్, ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** గిరిజన కుంభమేళ మేడారంలో వన దేవతలు, సమ్మక్క సారలమ్మలను రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



ఈ సందర్భంగా నిలువెత్తు బంగారాన్ని అమ్మలకు నైవేద్యంగా మంత్రి గంగుల సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై, సీఎం కేసీఆర్ పై నిరంతరం అమ్మవార్ల దీవెనలు ఉండాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అశేష భక్త జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా ప్రభుత్వం వేడుకల్ని నిర్వహిస్తుందని, మన దేశంతో పాటు ఆసియాలోనే అతి పెద్ద వేడుకలైన తెలంగాణ కుంభమేళాకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వీఐపీలతో సమానంగా సామాన్య భక్తులకు సైతం శీఘ్ర దర్శన ఏర్పాట్లు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ కుటుంభ సభ్యులతో పాటు, దేవాదాయ శాఖ కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమిషనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం దిశగా పని చేయాలి

**జనగామ ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు బహుజన రాజ్యాధికారం చేజిక్కించుకునే దిశగా పని చేయాలని బి.ఎస్.పి. జనగామ నియోజకవర్గ ఇంచార్జి జేరిపోతుల కుమార్ అన్నారు. లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో బహుజన రాజ్యాధికార యాత్ర కార్యక్రమం ఆయన మాట్లాడారు. మండల కన్వీనర్ శాడ కుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాల్గొన్న



కుమార్ మాట్లాడుతూ.... మార్చి 1 న రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోట నుండి ప్రారంభమౌతుందని అన్నారు. మన జనాభా ఎంత? మన రాజకీయ వాటా? ఓట్లు మనవి సీట్లు అగ్రవర్ణాలవి అని అన్నారు. మూడు శాతం ఉన్న అగ్రవర్ణాలు తెలంగాణలో ఉన్న బీసీలు 50 శాతం నుండి 55 శాతం ఉన్న రాజ్యాధికార వాటాను దోచుకుంటున్నారని ఆరోపించారు. బహుజనులు అందరూ మేలుకోవాలని పిలుపునిచ్చారు. లింగాల ఘనపురం మండలం లోని అన్ని గ్రామాలలో బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీలను కలుపుకొని కమిటీలు వేశారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ నాయకులు రోడ్డు సుధాకర్, కుందారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాలమాకుల ఆనంద్, చండిటి కేశవ, తాళ్లపల్లి రాకేష్, పాలమాకుల కరుణాకర్, చండీ ఎటి యాకన్న, పాలమాకుల కళ్యాణ్, అంత గళ్ళ కార్తీక్ పాల్గొన్నారు.



తరిగొప్పుల మండలం బొంత గట్టు నాగారం బొత్తలపర్రె శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో నిలువెత్తు బంగారాలు మరియు మొక్కులు తీసుకుంటున్న భక్తులు

# మోహన్‌బాబు టైపులో సన్నాఫ్ ఇండియా

చాలా ఏళ్ల తర్వాత విలక్షణ నటుడు మోహన్ బాబు హీరోగా నటించిన చిత్రం 'సన్ ఆఫ్ ఇండియా'. కొన్నాళ్ళకు నటనకు దూరంగా ఉన్న ఆయన ఫుల్ లెంత్ రోల్ లో సినిమా అంతా కనిపించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందు టీజర్స్, ట్రైలర్ తో ఆసక్తిని పెంచింది. విరూపాక్ష (మోహన్ బాబు) ఒక ప్రింటింగ్ ప్రెస్ నడుపుతూ ఉంటాడు. చాలా సాధారణ జీవితం లీడ్ చేస్తూ తన కుటుంబమే సర్వంగా బతుకుతుంటాడు ఆయన. అలాంటి ఆయన జీవితం ఒక రాజకీయ నాయకుడి (పోసాని కృష్ణమురళి) కారణంగా నాశనమవుతుంది. ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించే భార్యాకూతుళ్లని పోగొట్టుకుంటాడు. తాను చేయని తప్పుకు జైలు పాలవుతాడు. ఆ తర్వాత విరూపాక్ష తన జీవితాన్ని నాశనం చేసిన వారిపై ఎలా పగతీర్చుకుంటాడు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ఎలా స్పందించాడు అన్నదే మిగతా కథ. విశ్లేషణ కేవలం ఓటీటీ కోసమే రాసుకొని, తీసిన సినిమా ఇది. ఆ విషయాన్ని ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో దర్శకుడు డైమండ్ రత్నబాబే రివీల్ చేశారు. దానికి తగ్గట్టుగానే ఈ సినిమాని తెరకెక్కించారు. సినిమా రన్ టైమ్ 1గంట 25 నిమిషాలు. మోహన్ బాబు ఏకపాత్రాభినయం చేసి ప్రయోగం చేశారు. ఈ విషయాన్ని సినిమా ప్రారంభంలో కార్డ్ వేసివ మరీ చెప్పారు మోహన్ బాబు. సినిమాలో తానొక్కడ్నే కనిపించబోతున్నానని, మిగిలిన 25 పాత్రలు క్లైమాక్స్ లో కనిపిస్తాయని క్లారిటీ ఇచ్చారు. కొన్ని వందల సినిమాల్లో చూసిన కథాకథనాల్నే సన్ ఆఫ్ ఇండియా చిత్రం కోసం రాసుకున్నారు. కాకపోతే కొన్ని పొలిటికల్ పంచులు, సమకాలీన సమాజంపై పేల్చిన కొన్ని సెటైర్స్ బాగున్నాయి. కథాకథనాలు ఒకదానికొకటి సంబంధం లేకుండా సాగుతాయి. రాజకీయ నాయకుడి కారణంగా తన కుటుంబాన్ని కోల్పోవడం. వారిమీద పగ తీర్చుకోవడం.. అని ఒక్క ముక్కలో సినిమా కథని చెప్పేయొచ్చు. అయితే ఈ కథలో ఏముందని మోహన్ బాబే స్వయంగా నిర్మించి నటించారన్నది అంతుబట్టదు. లిమిటెడ్ బడ్జెట్ కు తగ్గట్టుగానే ప్రొడక్షన్ వేల్యూస్ ఉన్నాయి. రొటీన్ కథను మరింత రొటీన్ గా దర్శకుడు డైమండ్ రత్నబాబు ఈ సినిమాను తెరకెక్కించారని చెప్పక తప్పదు. విరూపాక్షగా మోహన్ బాబు జీవించారని చెప్పాలి. కులాల గురించి చెప్పే డైలాగ్‌లోనూ, పొలిటికల్ సెటైర్స్ పేల్చడంలోనూ తన మార్కు చూపించారు. ఆయన భార్యగా మీనా కనిపించేది ఒక్క షాట్ లోనే. అలాగే.. మిగిలిన వారంతా సింగిల్ డే కాల్షీట్స్ కలిగిన నటీనటులు. ఆలీ, బండ్లగణెళిశ్, సునీల్, వెన్నెల కిషోర్‌లను యాంకర్స్‌గా చూపించారు. అలాగే శ్రీకాంత్, రాజారవీంద్ర, తనికెళ్ళ భరణి లాంటి సీనియర్ నటుల్ని రెండు మూడు సీన్స్ కే సరిపెట్టారు. అలాగే ఇళయరాజా సంగీతం ఒక్క పాటకే పరిమితమైంది.



# బాక్సింగ్ నేపథ్యంలో బబ్లీ బౌన్సర్

విభిన్న కథలతో నటనా ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ సినీరంగంలో తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న నటి తమన్నా భాటియా. ప్రస్తుతం ఈమె ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'బబ్లీ బౌన్సర్'. మధుర్ బండార్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఫాక్‌స్టార్ స్టూడియోస్, జంగ్లీ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఈ రోజు పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా దర్శకుడు రూపొందిస్తున్నాడు. ఈ సందర్భంగా దర్శకుడు 'గతంలో తాను తెరకెక్కించిన సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉండనుంది. బాక్సర్ టౌన్‌గా పేరు గాంచిన అసోలా ఫతైపూర్ బ్యాక్‌డ్రాప్ లో బాక్సింగ్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంలో తమన్నా ఓ మహిళ బౌన్సర్‌గా నటిస్తున్నారు. దేశంలోని తొలిసారిగా ఓ మహిళ బౌన్సర్ కథ ఆధారంగా వస్తున్న సినిమా ఇది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రకటిస్తామని వెల్లడించాడు. అనంతరం తమన్నా మాట్లాడుతూ తన కెరీర్‌లో తొలిసారిగా ఓ బౌన్సర్ పాత్రలో కనిపించడం ఆనందంగా ఉంది. ఓ ఛాలెంజ్‌గా తీసుకొని ఈ సినిమాలో నటించడానికి అంగీకరించాను. మధుర్ దర్శకత్వంలో తొలిసారిగా నటించడం చాలా ఉత్కంఠగా ఉంది. ఈ సినిమాతో ప్రేక్షకులు నన్ను మరింత ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని తెలిపింది. ప్రస్తుతం ఈమె నటించిన 'ఎఫ్3', 'గుర్తుందా శీతాకాలం' సినిమాలు విడుదలకు సిద్దంగా ఉన్నాయి.




# బచ్చన్ పాండే ట్రైలర్ విడుదల



బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ చిత్రం 'బచ్చన్ పాండే'. 'హౌస్‌ఫుల్4' ఫేం ఫర్హాద్ సామ్జి దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైనమెంట్ పతాకంపై సజిద్ నడియాద్వాలా నిర్మించాడు. కృతీసనన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హీరోయిన్లుగా నటించారు. తమిళంలో సూపర్ హిట్టయిన 'జిగర్తాండ' చిత్రానికి రీమేక్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రాన్ని మార్చి 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదలచేశారు. ఈ ట్రైలర్‌లో అక్షయ్‌కుమార్ ఒంటి కన్నుతో క్రూరంగా కనిపిస్తున్నాడు. ఇందులో కృతిసనన్ జిగర్తాండ చిత్రంలో సిద్దార్థ్ పోషించిన పాత్రలో నటించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక అక్షయ్‌కుమార్‌కు జోడిగా జాక్వెలిన్ నటించింది. ఈ చిత్రంలో యాక్షన్‌తో పాటు కామెడీ పుష్కలంగా ఉన్నట్టు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. జిగర్తాండ చిత్రాన్ని తెలుగులో గద్దలకొండ గణెళిష్‌గా వరుణ్‌తేజ్ రీమేక్ చేశాడు. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అథర్వమురళి, మృనాళిని రవి కీలకపాత్రల్లో నటించారు. వరుణ్‌తేజ్‌కు జోడిగా పూజా హెగ్దే హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర అనుకున్న స్థాయిలో కలెక్షన్లను రాబట్టలేకపోయింది.




# బాలకృష్ణ సినిమా షూట్ సిరిసిల్లలో ప్రారంభం

అఖండ సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు నందమూరి బాలకృష్ణ. ప్రస్తుతం ఈయన వరుసగా సినిమాలను లైన్లో పెడుతున్నాడు. ఈయన ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చెయ్య బోతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ శుక్రవారం సిరిసిల్లలో లాంఛనంగా ప్రారంభమైంది. వేటపాలం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పెద్దాయన అనే టైటిల్‌ను పరిశీలనలో ఉంచినట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో బాలకృష్ణకు జోడిగా శృతి హాసన్ హీరోయిన్‌గా నటించనుంది. ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. క్రాక్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రం తర్వాత గోపిచంద్ మలినేని తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ యాక్టర్ దునియా విజయ్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం నాన్ స్టాప్‌గా నెల రోజులు షూటింగ్ జరపు కొనుందట. ఆరు నెలల్లోనే షూటింగ్ పూర్తి చేసి ఈ ఏడాది ద్వితీయార్థంలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట.

# సోషల్ మీడియా షేక్...

తమిళ స్టార్ హీరో విజయ్, పూజా హెగ్డే నటించిన లేటెస్ట్ మూవీ 'బీస్ట్'. తాజాగా ఈ మూవీ నుంచి విడుదలైన 'అరబికుత్తు' సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ ఈ సినిమాకు





దర్శకుడు. 'అరబికుత్తు' సాంగ్ రిలీజ్ చేసిన 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధికమంది వీక్షకులు వీక్షించిన పాటగా రికార్డు సృష్టించింది. 2.5 కోట్ల వ్యూస్‌తో సరికొత్త రికార్డులను నెలకొల్పింది. గురువారానికి ఈ సాంగ్ నాలుగు కోట్ల వ్యూస్‌కు చేరువైంది. ఇందులో విజయ్ - పూజా హెగ్డేల స్టెప్స్‌కు ఫ్యాన్స్ నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. అయితే, దక్షిణాదిలోని హీరోయిన్లలో బెస్ట్ డ్యాన్సర్‌గా గుర్తింపు పొందిన పూజా హెగ్డే... సుధీర్ఘకాలం తర్వాత తమిళంలోకి స్టార్ హీరో చిత్రం ద్వారా రీఎంట్రీ ఇస్తున్నారు. ప్రస్తుతం మాల్దీవుల్లో తన ఫ్యామిలీతో విహారయాత్రలో ఉన్న ఈ బుట్టబొమ్మ... బీస్ట్ సాంగ్ 'అరబికుత్తు' పాటకు సముద్రంలో నౌకలో షికారు చేస్తూ డ్యాన్స్ చేశారు. ఈ వీడియోను తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేశారు. ఈ వీడియోను కూడా దాదాపు 15 లక్షల మంది వరకు లైక్ చేయడం గమనార్హం.

# విజయ్‌తో అఫైర్...

## రూమర్స్ కొట్టి పారేసిన రష్మిక

చిత్ర పరిశ్రమ అన్నాకా రూమర్స్ కామన్. ఒకటి రెండు సినిమాలు వరుసగా చేస్తే ఆ హీరోహీరోయిన్ల మధ్య ఏదో నడుస్తుందని పుకార్లు పుట్టుకొచ్చేస్తాయి. ఈ పుకార్లపై పలువురు తారలు క్లారిటీ ఇస్తారు.. మరికొందరు రూమర్సే వదిలేస్తారు. ఇక తాజాగా టాలీవుడ్ బ్యూటీ రష్మిక.. విజయ్ దేవరకొండ తో ఎఫైర్ గురించి క్లారిటీ ఇచ్చింది. గీతా గోవిందం చిత్రంతో మొదలైన వీరి పరిచయం డియర్ కామ్రేడ్ సినిమా తో ప్రేమగా మారిందని, ఇక ఇటీవల లైగర్ షూటింగ్ లో కూడా



అమ్మడు దర్శనం ఇచ్చిందని వార్తలు గుప్పుమంటున్నాయి. ఇక ఇటీవల రష్మిక ఈ రూమర్స్ పై స్పందించింది. ఆడవాళ్లు మీకు జోహార్లు ప్రమోషన్లో భాగంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఈ ముద్దుగుమ్మ ఈ రూమర్స్ కి చెక్ పెట్టింది. ఒకటి రెండు సినిమాలు కలిసి చేస్తే సినిమా రంగంలో ఇలాంటి రూమర్స్ రావడం కామన్. మీడియాలో వచ్చే ఇలాంటి రూమర్స్ గురించి నేను పెద్దగా పట్టించుకోను అంటూ చెప్పుకొచ్చింది. అయితే ఆమె పట్టించుకోను అన్నా కూడా వారిద్దరి మధ్య ఉన్నది స్నేహ బంధం మాత్రమే కాదు అని అంటున్నారు నెటిజన్లు. ప్రతి పండగను రష్మిక, రౌడీ హీరో ఇంట్లో చేసుకోవడం, ముంబైలో లేట్ నైట్ డిన్నర్లు, అప్పుడప్పుడు షూటింగ్లలో ప్రత్యక్షమవ్వడం లాంటివి కేవలం ఫ్రెండ్ షిప్ మాత్రం కాదని అంటున్నారు.

# రెండో పెళ్లికి రెడీ అవుతోన్న ఫర్హాన్ అక్తర్

బాలీవుడ్ విలక్షణ నటుడు, దర్శకుడు ఫర్హాన్ అక్తర్ రెండో పెళ్లికి రెడీ అవుతున్నాడు. సింగర్ శిబానీ దండేకర్ తో సీక్రెట్ గా డేటింగ్ చేస్తున్న ఫర్హాన్.. ఆమెను వివాహం చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. శిబానీ, ఫర్హాన్ జంట ఈనెల



21 మూడు ముళ్ల బంధంతో ఒక్కటవ్వనుందని తెలుస్తోంది. శిబానీ ఇంట్లో మెహిందీ ఫంక్షన్ తో ప్రీ వెడ్డింగ్ సందడి మొదలైంది. ఈ వేడుకకు ఆమె సమీప బంధువులు మాత్రమే హాజరయ్యారని తెలిసింది. ఈ కార్యక్రమానికి ఫర్హాన్ అక్తర్ సవతి తల్లి షబానా అజ్మీతోపాటు రియా చక్రవర్తి, అమృతా అరోరా కూడా అటెండ్ అయ్యారు. రణ్ వీర్ సింగ్ సింబా సినిమాలోని ఆంఖ్ మారే పాటకు శిబానీ స్టెప్పులు వేశారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఫర్హాన్ అక్తర్ పెళ్లి విషయంపై ఆయన తండ్రి, ప్రముఖ సినీ గేయ రచయిత జావేద్ అక్తర్ స్పందించారు. వివాహానికి సంబంధించిన కార్యక్రమాలు మొదలయ్యాయని ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మ్యారేజ్ సెలబ్రేషన్స్‌ను భారీ ఎత్తున నిర్వహించలేమన్నారు. కొందరు సమీప బంధువులు, పలువురు సన్నిహితులను మాత్రమే ఈవెంట్ కు పిలుస్తామన్నారు. ఇప్పటికి ఇంకా ఎవరికీ ఆహ్వానాలు పంపలేదని పేర్కొన్నారు. కాగా ఫర్హాన్, శిబానీలకు 2018లో పరిచయం ఏర్పడింది. వీరి పరిచయం కాస్తా ప్రేమగా మారడంతో అప్పటి నుంచి వారిద్దరూ రిలేషన్‌లో ఉన్నారు. ఇదిలా ఉండగా ఫర్హాన్ అక్తర్ 2000 సంవత్సరంలో అధునా బబానీని పెళ్లాడాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు జన్మించారు. పదహారేళ్లు కలసిమెలసి ఉన్న ఈ దంపతుల మధ్య విభేదాలు రావడంతో 2016లో విడాకులు తీసుకున్నారు.



# సర్కార్ వారి పాట లిరికల్ సాంగ్ విడుదల

సూపర్ స్టార్ మహేశ్‌బాబు, మహానటి కీర్తి సురేశ్ జంటగా నటించిన చిత్రం సర్కారువారి పాట. వాలంటైన్స్ డేకు ఒకరోజు ముందే అంటే ఫిబ్రవరి 13న ఈ సినిమా నుంచి కళావతి సాంగ్ రిలీజైంది. వందో, ఒక వెయ్యో, ఒక లక్షో మెరుపులు దూకినాయా.. ఏందే నీ మాయ.. అంటూ సాగే లిరిక్స్ సంగీత ప్రియులను కట్టిపడేస్తున్నాయి. ఇప్పటివరు ఈ సాంగ్‌కు యూట్యూబ్‌లో 29 మిలియన్ల వ్యూస్ రాగా ఆ సంఖ్య పెరుగుతూనే ఉంది. సెన్సేషనల్‌గా మారిన ఈ హిట్ పాటకు తమన్ సంగీతం అందించగా సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించాడు. తాజాగా ఈ సాంగ్ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు. ఇందులో చిత్రయూనిట్ మహేశ్, కీర్తి సురేశ్ ఫన్నీ మూమెంట్స్‌ను చూపించారు. ఇక ఈ లిరికల్ సాంగ్ కోసం నిర్మాతలు ఏమాత్రం వెనకడుగు వేయకుండా రూ.40- రూ.60 లక్షల మేర ఖర్చు చేసినట్లు ఫిల్మీదునియాలో వార్తలు వినిపిస్తున్నాయి. పరశురామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని జిఎంబి ప్రొడక్షన్స్, మైత్రి మూవీ మేకర్స్, 14 రీల్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com